# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, మార్చి 14, 2012

పదహారవ సమావేశము, సంపుటము III, నంబరు. 14

ఖరనామ సం. ఫాల్గుణ బ. 7

**WEDNESDAY, THE 14TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME III, NO.14**

**24 PHALGUN, 1933 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గాప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**బుధ వారం, మార్చి 14, 2012**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః

    1. వాయిదా తీర్మానాల అనుమతి గురించి.
    2. ఎయిడెడ్ టీచర్లు, భాషా పండితులకు సంబంధించి యాక్ట్! 37 పైన చర్చ.
    3. పిటీషన్స్.

2. పత్రముల సమర్పణ.

3. శాసన సభ్యుల, శాసనపరిషత్ సభ్యుల బడ్జెట్ సందర్భంగా జరిగే సాంస్కృతిక క్రీడోత్సవాలపై చర్చ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 14 వ తేది, బుధవారం**

**పదహారవ సమావేశపు పదునాల్గడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN: There is an Announcement to be made.

**ANNOUNCEMENT**

I am to announce to the House that in terms of Paragraph 4 of the Tenth Schedule of the Constitution and the Disqualification Rules of the Andhra Pradesh Legislative Council, the Praja Rajyam Legislature Party has requested the merger into the Congress Legislature Party, which has been accepted.

The Member of Praja Rajyam Legislature Party is henceforth recognized as the Member of the Congress Legislature Party with immediate effect.

MR. CHAIRMAN: I have received four adjournment motion notices today.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding need to discuss about the notices issued to six Ministers by the Supreme Court and to demand their resignations for their involvement in issuing 26 G.Os. under investigation by CBI has been disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu & others regarding need to bring a Legislation for the welfare of Toddy Tappers, Kalasies etc., in the State and their proposed stated-wide agitation in this regard has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu & others regarding need to discuss about the notices issued on the Ministers and IAS Officers in the State by the Supreme Court with regard to the G.Os issued by the Government and to make enquiry in this regard to punish the culprits has been disallowed.

The fourth and last adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu & others regarding need to discuss about the withdrawal of the proposal to lease mines to the Gimpex Private Limited instead of leasing the same to the Visakhapatnam Steel Plant has also been disallowed.

---interruption---

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, ఎం.వి.ఎస్. శర్మ గార్లు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఒక ప్రధానమైన అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆరుగురు మంత్రులకు నోటీసులివ్వడం జరిగింది. సుప్రీంకోర్టు వాళ్లు ఎగ్జామిన్ చేసి, అడ్వొకేట్ వాదించాల్సిన అవసరం లేకుండానే ఈ నోటీసులిచ్చారని మేము పత్రికల్లో చదివాము. దీనిలో prima facie ఉంది కాబట్టి మేము ఈ వాయిదా తీర్మానం నోటీస్ ఇస్తున్నామని చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఈ మంత్రులు దీనికి బాధ్యత వహించి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వాళ్లలో చాలామంది ఇప్పుడు మంత్రి వర్గంలో కొనసాగుతున్నారు. వారు మంత్రి పదవుల్లో ఉండడం వల్ల జరుగుతున్నటువంటి విచారణకు ఆటంకం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. దేశ ఉన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు నోటీసులిచ్చింది కాబట్టి దీనిని నైతిక బాధ్యతగా స్వీకరించి, విచారణకు అవకాశం ఇచ్చే లాగా మంత్రులు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలి. అదే విధంగా, దీనికి సంబంధించి ఉన్న మొత్తం 26 జీవోలను సభ ముందు గాని, ఛైర్మన్ గారి పేషీలో గాని ప్రవేశపెట్టి, వాటిని మేము ఎగ్జామిన్ చేయడానికి వీలు కల్పించాల్సిందిగా తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో 25 లక్షల మంది ఎఫ్.సి.ఐ., సి.డబ్ల్యు.సి., యస్.డబ్ల్యు.సి., సివిల్ సప్లయిస్, గిరిజన కార్పొరేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులు, మార్కెఫెడ్, రైతు బజార్లు, గ్రైన్ మార్కెట్లు , రైల్వే గూడ్స్, ఆర్టీసీ పోర్టర్లు, రైస్, ఆయిల్, ఫ్లోర్ మిల్లులు, ట్రాన్స్‌పోర్టులు, గృహ నిర్మాణ సంస్థలలోను, ఐ.ఎఫ్.ఎమ్ డిపోలు మొదలైన వాటిల్లో దాదాపు 25లక్షల మంది ముఠా కార్మికులుగా పనిచేస్తున్నారు. సమగ్రమైన చట్టం లేక వీరందరూ కనీస వేతనాలు, ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్, పెన్షన్, బీమా వంటి సౌకర్యాలు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపైన ఈరోజు ఏ.ఐ.టి.యూ.సీ వారు "చలో అసెంబ్లీ" కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇప్పుడు ప్రధాన డిమాండ్ ఏమిటంటే.. సమగ్ర చట్టం చేయాలనీ, ఆలాగే వీరి కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వాయిదా తీర్మానం నోటీసు ఇవ్వడం జరిగింది కాబట్టి దీనిని ఎలౌ చేయవలసిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఆరుగురు మంత్రులకు, ఎనిమిది మంది ఐ.ఎ.ఎస్., ఆఫీసర్లకు సుప్రీం కోర్టు నోటీసులిచ్చినటువంటి విషయాన్ని చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి అయినా, ఈ విషయంపై చర్చించాలని కోరుతున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ. చాలా కాలం నుండి రాష్టంలో అవినీతికి సంబంధించిన విషయాలు, ప్రభుత్వ భూముల పంపిణీ విషయంలో అనేక వర్గాల నుండి తీవ్రమైన చర్చ జరుగుతోంది. ప్రభుత్వం జారీ చేసిన 26 జీవోల మీద కూడా అనుమానాలున్నాయి. ఆ జీవోలన్నింటిని తీసుకువచ్చి సభ ముందు పెడితే చర్చించడానికి అవకాశం ఉంటుంది. ఆ జీవోలను సభలో ప్రవేశ పెట్టాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, రాష్ట్రానికే ప్రతిష్టాత్మకమైనది విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్. ఈ విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కు స్వంత గనులు లేనందువల్ల జాతీయ స్థాయి పోటీలో టన్నుకు ఐదారు వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇనుప ఖనిజాన్ని కొనాల్సి వస్తుంది. దుర్గాపూర్, భిలాయి స్టీల్ ప్లాంట్లకు స్వంత గనులున్నందున వాటికి టన్ను రూ.500లు చొప్పున ఇనుప ఖనిజం వస్తుంది. ఈ తేడా టన్నుకు దాదాపు రూ.4,000లు ఉంది. టన్ను స్టీల్ మీద దాదాపు రూ.2,000లు తేడాగా వర్కవుట్ అవుతుంది. లక్షల టన్నులలో చూసుకున్నప్పుడు చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. మన దగ్గర ఇనుప రాయి గనులున్నా వాటిని విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదు.

ఇంకా అన్యాయం ఏమిటంటే.. ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలంలో ఉన్న మైన్స్ కోసం విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ అప్లయ్ చేసుకుంది. వాల్యూ యాడ్ చేసిన దానికి ప్రాధాన్యత ఇవ్వాలి కాని, వాల్యూ యాడ్ చేయని "జింపెక్స్" అనే మైనింగ్ ఎక్స్‌పోర్ట్ చేసే కంపెనీకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి పబ్లిక్ హియరింగ్ జరుపుతోంది. ఇది పూర్తిగా విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌ను నాశనం చేసే నిర్ణయం కాబట్టి, మన రాష్ట్రంలో ఉన్న విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కు ఈ గనులు ఇవ్వాలని తమ ద్వారా నేను కోరుతున్నాను. ఇంతకు ముందు మన పొరుగునున్న ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు ఇనుప ఖనిజం కోసం అప్లయ్ చేసుకుంటే, మీరు మా దగ్గర స్టీల్ ప్లాంట్ పెడితే ఇస్తామంటున్నాయి. మన విశాఖ పట్టణంలో స్టీల్ ప్లాంట్ ఉండి కూడా మనం దానిని ఎండపెట్టుకుంటే ఇంతకంటే జాతికి ద్రోహం చేసే విషయం మరొకటి ఉండదు. కాబట్టి , విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కు ప్రకాశం జిల్లాలో ఉన్న క్యాప్టివ్ మైన్స్‌ను వెంటనే కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన అన్ని కార్మిక సంఘాల వాళ్లు ఈరోజు హైదరాబాద్ వచ్చారు.

MR. CHAIRMAN: Sarma Garu, you come under Rule 70, calling attention, then, I will admit that….

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, ఎయిడెడ్ టీచర్లకు సంబంధించిన యాక్ట్, భాషా పండితులకు సంబంధించిన యాక్ట్ గురించి ఈ నెల 13 వ తేదీ లోపు ముఖ్యమంత్రి గారితో మీటింగ్ ఏర్పాటు చేసి రికవరీని ఆపుచేస్తామని మాకు విద్యా శాఖ మంత్రి గారు చెప్పారు కాని దాని మీద ఇంతవరకు ఏమీ జరగలేదు.

MR. CHAIRMAN: I will talk to the Minister in that regard.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఈ రోజు విద్యా శాఖ మంత్రి గారు ప్రకటన చేస్తామని చెప్పారు.

(ఎన్నిసార్లు అడిగిన ఈ సమస్యను పరిష్కరించడం లేదంటూ.. శ్రీ ఎం.వి.ఎస్. శర్మ, డా. ఎం. గేయానంద్, డా.కె. నాగేశ్వర్, శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, శ్రీ బచల పుల్లయ్య, శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ బి. మోహన్ రెడ్డి, శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు తదితరులు వెల్ వద్దకు వచ్చారు.)

(ఆ సందర్భంలో సర్వశ్రీ బి. మోహన్ రెడ్డి, బచల పుల్లయ్య, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి గార్లు వెల్ దగ్గర కూర్చున్నారు)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః క్వశ్చన్ అవర్ ఉంది కదండీ. మంత్రి గారు ఇక్కడే ఉన్నారు సమాధానం చెబుతారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మేము మంత్రి గారి దగ్గరకు ఎందుకు వెళ్లినట్లు?

MR. CHIRMAN: Alright, then I will adjourn the House. You cannot take it for a ride. గొడవ చేయడానికా !

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, దీనిపై మీరే డైరక్షన్ ఇచ్చారు కదా. మీరు ఇచ్చిన డైరక్షన్‌ను అమలు చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రి గారు ఇక్కడ సభలో ఉన్నా కూడా మీరు వెల్ వద్దకు వచ్చారంటే ఏమిటి అర్థం? So, nobody should come towards the Podium.

MR. CHAIRMAN: Nageswar garu, do you agree with me or not?

DR. K. NAGESWAR: Sir, I will agree with you. Normally, we do not like to come here…

MR. CHAIRMAN: Then, why are you coming to the podium?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, మంత్రి గారిని సభలో ప్రకటన చేయమనీ, మీరు చెప్పిన దానిని అమలు చేయమని కోరుతున్నాం.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, ఇష్యూ సెటిల్ కావాలి. మా కోర్కె అదే.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఒక్కొక్కరి నుండి రూ.4లక్షలు, రూ.5లక్షలు రికవరీ చేస్తున్నారు. మేము బయట తిరగలేకపోతున్నాం.

శ్రీ కె. పార్థసారథి : (శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారిని ఉద్దేశించి) మీరు కూర్చుంటే నేను సమాధానం చెబుతాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, క్రింద కూర్చోమంటారా చెప్పండి.

శ్రీ కె. పార్థసారథి : సీట్ల దగ్గర కూర్చోమంటున్నాను.

MR.CHAIRMAN: (addressing the Members from Teachers' Constituencies) If you do not want to hear the Minister, then I will adjourn the House. I will leave it to your choice…(addressing Sri K. Partha Sarathi). When the Members are in the well, how can you talk? Let them go to the seat…. (addressing the Members from Teachers' Constituencies) then the Minister will talk.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మేము ఐదు సంవత్సరాల నుండి అడుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు.

MR. CHAIRMAN : Mohan Reddy garu, that is only …

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా, లాస్ట్ టైం మేము ఇక్కడ వెల్ దగ్గర కూర్చుంటేనే మీరు మంత్రి గారిని సభకు పిలిపించి హామీ ఇప్పించారు.

MR. CHAIRMAN : Srinivasulu Naidu garu.. you are going to Elections shortly. Understand the situation. The Minister is here. Without giving opportunity to the Minister, you want to disturb the House.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఎన్ని రోజులకు సమస్య పరిష్కారం అవుతుంది?

MR. CHAIRMAN: I am not replying to you.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మేము మెంబర్స్‌గా కొనసాగడం అనవసరం. రికవరీ అవుతుంటే మమ్ములను ఎన్నుకున్న వారు ఏడుస్తున్నారు. మేము ఐదు సంవత్సరాల నుండి అడుగుతున్నాం. మేము మెదలకుండా కూర్చోవాలా? మీరే చెప్పండి సార్?

మిస్టర్ ఛైర్మన్ ః  నేను చెప్పేది చెప్పాను. You can take decision. Minister is there….the Press people are also watching the proceedings….you do not want to go to your seats..

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి 13 వ తేదీన ప్రకటన చేస్తామని మీ సమక్షంలోనే మంత్రి గారు  చెప్పారు. మంత్రి గారు ఫేవర్‌గా ఉన్నా,  అర్థిక శాఖ వారు ఒప్పుకోవడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు ఇక్కడ వెల్ దగ్గర  కూర్చుంటే నాకేమి అభ్యంతరం లేదు. If you want to sit in the well, I have no objection.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా,  ఇక్కడ కూర్చోవడానికి మాకేమి అభ్యంతరం లేదు. మాకు సమస్య పరిష్కారం కావాలి.

(ఆ  దశలో సర్వశ్రీ బి. మోహన్ రెడ్డి, గాదె శ్రీనివాసులు నాయుడు తదితరులు  తమ, తమ స్థానాలకు వెళ్లారు.)

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, మొన్న ఈ ప్రశ్న వచ్చినప్పుడు..

MR.CHAIRMAN: Everybody to take their own time… I did say, it is 13th of March and I asked the Minister to come to the House with a report….Is it the way, we should conduct the House?  చెప్పండి మోహన్ రెడ్డి గారు. మంత్రి గారు ఇక్కడ లేకపోతే వేరే సంగతి. ఆయన చెప్పక ముందే.. దయచేసి, ముందు అందరూ కూర్చొండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, మేము మాట్లాడకుండా కూర్చుంటే అసలుఈ ప్రశ్నే ఉత్పన్నం అయ్యేది కాదు. మేము నిలబడ్డాం కాబట్టి ఈ ప్రశ్న వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రి గారు సమాధానం చెప్పడానికి నిలబడ్డారు కదా. మంత్రిగారు సమాధానం చెప్పకముందే  మీరు అడ్డు పడడం మంచి పద్దతి కాదు.  అందరూ కూర్చొండి. మంత్రి గారు సభలో లేకపోతే మీరు మాట్లాడవచ్చు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా,  మీరు 13 వ తేదీన అని అంటే తమరి మీద ఉన్న గౌరవంతో మేము ఊరుకున్నాం. ముఖ్యమంత్రి గారితో మీటింగ్ పెట్టించి, సమస్యను పరిష్కరిస్తారని చాలామంది టీచర్లకు మేము చెబుతూ వచ్చాం. ఇప్పుడు మేము వాళ్లకేమి చెప్పాలి? ఇప్పుడు 13వ తేదీ అయిపోయింది. 14 వ తేదీ వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రి గారు సమాధానం చెప్పడానికి మీరే అవకాశం ఇవ్వడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, ఇదేమి గౌరవం చెప్పండి. ఛైర్మన్ గారి సమక్షంలో మంత్రి గారు చెప్పారు కాబట్టి దాని వల్ల ఏదో జరుగుతుందని లోకమంతా అనుకుంటుంది కదా.

మిస్టర్ ఛైర్మన్ ః బాలసుబ్రహ్మణ్యం గారూ.. అసలు మంత్రి గారు ఇంతవరకు పెదవి విప్పలేదు. ముందు మంత్రి గారు చెప్పేది వినండి.

శ్రీ కె. పార్థసారథి ః అధ్యక్షా, ఇది కరెక్ట్ కాదు. ఆ రోజు మీరు చెప్పింది ఏమిటంటే.. 13వ తేదీకల్లా హౌస్‌లో ఏదో ఒకటి చెప్పాలని చెప్పారు. నేను అర్థం చేసుకుంది మాత్రం అది. 13 వ తేదీ కల్లా come to the House.

MR. CHAIRMAN: I said, come with a reply.

SRI K. PARTHA SARATHI: Yes sir. 13 వ తేదీ లోపు వాళ్లను మీటింగ్‌కు పిలుస్తామని ఆ రోజు నేనేమి చెప్పలేదు. ముఖ్యమంత్రిగారితో మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పాను. అప్పుడు మీరు ఏమన్నారంటే.. 13వ తేదీకల్లా come with a reply అని చెప్పారు. 13 వ తేదీన హౌస్ లేదు కాబట్టి ఈరోజు అంటే 14 వ తేదీన నేను ప్రిపేర్ై చెప్పడానికి వచ్చాను. మీ ఆదేశాలను నేనేమి అగౌరవపరచలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః( మంత్రి గారిని ఉద్దేశించి) అగౌరవపరచారని నేను అనలేదు కదా.

శ్రీ కె. పార్థసారథి ః అధ్యక్షా, వారంటున్నారు కదా.

MR. CHAIRMAN: They want to reply, that's all.

శ్రీ కె. పార్థసారథి ః అధ్యక్షా, దీనిలో అంత సీరియస్ అవ్వాల్సిన అవసరం ఉందా?

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, రికార్డ్ తీయండి. ఏమి జరిగిందో అందరికి కరెక్ట్‌గా తెలియాలి.

శ్రీ కె. పార్థసారథి ః (మోహన్ రెడ్డి గారిని ఉద్ధేశించి) రికార్డ్ కాదండీ. ఛైర్మన్ గారు ఒప్పుకుంటున్నారు కదా.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఐదు సంవత్సరాలనుండి అడుగుతున్నా ప్రభుత్వం నుండి ఏమి రెస్పాన్స్ రావడం లేదు. ఇలా అయితే ఈ పదవులు మాకు అవసరం లేదు. మేము రాజీనామా ఇస్తాం.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, రికార్డ్ తీయండి. తమరు నాకు ఏమి ఆదేశం ఇచ్చారో తెలుస్తుంది. మీ ఆదేశాన్ని ఉల్లఘించినట్లు రుజువైతే ఏ శిక్షకైనా సిద్దంగా ఉన్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యంగా, భాషా పండితుల సమస్య గురించి, ఎయిడెడ్ టీచర్ల దగ్గర నుండి రికవరీ చేయవద్దని ఐదు సంవత్సరాలనుండి మంత్రులను, ముఖ్యమంత్రులను రిక్వెస్ట్ చేస్తున్నాం.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, రికవరీ చేయవద్దని కోరుతున్నాం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఆ రోజే రెడీగా ఉన్నారు. కాని, మేము అన్నదేమిటంటే.. "ఇప్పటికి ముగ్గురు ముఖ్యమంత్రులు హామీ ఇచ్చారు కానీ పరిష్కారం కాలేదు. మాకు పరిష్కారం కావాలి. దానికి సంబంధించిన నిర్ణయం మంత్రి గారు తెలియజేయాలని" అడిగాం. ఊరికే ప్రకటనలైతే ఇప్పటివరకు చాలా వచ్చాయి. మోహన్ రెడ్డి గారి ఆవేదనలో కాని, బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పిన దానిలో తప్పు ఏమీ లేదు. కేవలం, క్యాజువల్‌గా, టెక్నికల్‌గా తీసుకోవద్దని మేము కోరుతున్నాం.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు దీనిని తీసివేస్తామని ఎక్కడైనా.. ఫైల్స్‌లో కాని, వారికిచ్చిన మినిట్స్‌లో కాని హామీ ఇచ్చినట్లయితే బయటకు తీయమనండి.

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, కొంపలు ముంచే పనులు చేయవద్దని చెప్పండి.

శ్రీ కె. పార్థసారధి ః (నాగేశ్వర్ గారిని ఉద్దేశించి) ఏమిటండీ కొంపలు ముంచేది? వాళ్లు ఏమి మాట్లాడుతున్నారు అధ్యక్షా. కొంప ముంచేదేంటి? ఆ విధంగా వాళ్లు మాట్లాడటం చాలా తప్పు. ఈ ప్రభుత్వం ఎవరి కొంపలూ ముంచదు. దాదాపు రాష్ట్రంలో ఉన్న 4.5లక్షల మంది టీచర్లలో కేవలం 2000 మంది మాత్రమే ఈ ఎయిడెడ్ టీచర్లున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, రికవరీ చేయడం లేదని చెప్పమనండి.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, 2005వ సంవత్సరం వరకు రికవరీ చేయం అని చెప్పాం.

(అంతరాయం)

ఈ నిర్ణయం ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్నది కాదు. ఇది అసెంబ్లీలో యాక్ట్ పాస్ చేసి తీసుకున్న నిర్ణయం. దీనిని ఒక జీవో ద్వారానో లేకపోతే అధికారులు తీసుకున్న నిర్ణయం కాదు. ఇది అసెంబ్లీలో పాస్ అయిన యాక్ట్.

డా. కె. నాగేశ్వర్ ః యాక్ట్ కావాలని పాస్ చేయించుకున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, అసెంబ్లీలో పాస్ కాలేదా? అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులు లేరా?

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, యాక్ట్ అంటారు. యాక్ట్ పైనుండి ఏమైనా వచ్చిందా? తరువాత మార్చిన సందర్భాలు చాలా ఉన్నాయి.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, 293 మంది గౌరవ శాసనసభ్యులు పాస్ చేసిన యాక్ట్. దీనిని సవరించడానికి సమస్యలు చాలా ఉంటాయి. ఈ విధంగా వారు గొడవ చేయడం చాలా తప్పు.

MR. CHAIRMAN: Hon'ble Minister, Mr. Vasant Kumar wants to address…

శ్రీ వట్టి వసంత కుమార్ ః అధ్యక్షా, తమ దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే.. వారు వాయిదా తీర్మానం నోటీస్ రూపేణా వచ్చారు. దానిని మీరు డిస్-ఎలౌ చేశారు. I don't know.. Then what is that, they are mentioning?

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది వాయిదా తీర్మానం కాదు. సభలో మంత్రి గారు ఇచ్చిన హామీ గురించి అడుగుతున్నాం.

శ్రీ వట్టి వసంత కుమార్ ః అధ్యక్షా, దీని మీద తమరు సమయాన్ని కేటాయించినప్పుడు తప్పకుండా మంత్రి గారు సమాధానం చెపుతారు.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, గతంలో ఏదైతే జరిగిందో..

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, హామీ ఇవ్వలేదని మంత్రి గారు అంటున్నారు. మేము రికవరీ ఆపాలని అడుగుతున్నాం. దాని మీద మాట్లాడటానికి మాకు ఒక అవకాశం ఇవ్వండి

మిస్టర్ ఛైర్మన్ ః (మోహన్ రెడ్డి గారిని ఉద్దేశించి).. ముందు మంత్రి గారిని చెప్పనివ్వండి. తరువాత మీరు మాట్లాడండి.

శ్రీ కె. పార్థసారధి ః మోహన్ రెడ్డి గారూ.. ఒక్క నిమిషం కూర్చొండి. అధ్యక్షా, 13 వ తేదీన you should come with a reply to the House అని మీరు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

MR. CHAIRMAN: Come with your decision…

శ్రీ కె. పార్థసారధి ః అవును అధ్యక్షా.

ఇప్పుడు ఏమైందంటే.. మాకు ముఖ్య కార్యదర్శి గారు లేరు. విద్యాశాఖలో ముఖ్య కార్యదర్శి గారు మొన్నటి వరకు కూడా జాయిన్ కాలేదు. పాఠశాల విద్యా శాఖ కమీషనర్ గారు ఎన్నికల నిర్వహణ కోసం వేరే రాష్ట్రానికి వెళ్లారు. ఆయన నిన్ననే ఇక్కడకు వచ్చారు. అయినా, ఈ లోపు ముఖ్యమంత్రి గారి దగ్గర ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి గారి సమయం కోసం ఫైల్‌ను వారి ఆఫీసుకు పంపించడం జరిగింది. కాకపోతే, అసెంబ్లీ సమావేశాల కారణంగా, ఉప-ఎన్నికల కారణంగా ముఖ్యమంత్రిగారు కొంత బిజీగా ఉండడం వల్ల సమయాన్ని కేటాయించడం లేదు. దీని మీద పూర్తిగా చర్చించడానికి గాను ముఖ్య కార్యదర్శి గారు, కమీషనర్ గారు నిన్నటి నుండే అందుబాటులో ఉన్నారు. కమీషనర్ గారు నిన్ననే ఎన్నికల విధుల నుండి వచ్చి జాయిన్ అయ్యారు. ముఖ్య కార్యదర్శి గారు రెండు, మూడు రోజుల క్రితమే ఈ శాఖలో జాయినైనందున దీని మీద వారికి పూర్తి అవగాహన లేదు. అయినా, కమీషనర్ గారు అందుబాటులో లేకపోయినా, ఈ అంశంపై ముఖ్య కార్యదర్శి గారితో చర్చించడం జరిగింది.

ఉ. 10.20

వారు కూడా డిపార్టుమెంట్‌తో మీటింగ్ ఏర్పాటు చేసుకుని, పర్సనల్‌గా ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి తమకు సమయాన్ని కేటాయించమని అడుగుతున్నారు. కాకపోతే బై ఎలక్షన్స్ ఉన్న విషయం అందరికీ తెలుసు. అసెంబ్లీలో కూడా బిజీగా ఉండడం వలన కొంత సమయాన్ని కేటాయిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. తప్పకుండా దీని మీద చర్చిస్తాము. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీన్నేదో ఊరికెనే ఆషామాషీగా తీసుకుని వదిలేయడం లేదు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః న్యాయం చేయండి సార్.

శ్రీ కె. పార్థసారధి ః తప్పకుండా.

డా. కె. నాగేశ్వర్ ః బై ఎలక్షన్స్ ఉంటే, ఏమయింది సార్, తరువాత మిగతా ఎలక్షన్స్ వస్తాయి ...

శ్రీ కె. పార్థసారధి ః ఏయ్, నాగేశ్వరరావుగారు ఏం మాట్లాడుతున్నారు సార్, ఏం మీ ఇష్టం వచ్చినట్లు ... ఏమిటండీ, ఇప్పుడు ఎలక్షన్స్ జరుగుతున్నాయి, అంటే, ముఖ్యమంత్రిగారు దానిలో ఎక్కువ సమయం ...

డా. కె. నాగేశ్వర్ ః ఈ ఇష్యూకి, బై ఎలక్షన్స్‌కి సంబంధం ఏం ఉంది అధ్యక్షా...

శ్రీ కె. పార్థసారధి ః సార్, ఈ ఇష్యూకి, బై ఎలక్షన్స్‌కి సంబంధం లేదు కానీ, ముఖ్యమంత్రిగారి సమయానికి, బై ఎలక్షన్‌కి సంబంధం ఉంది.

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మంత్రిగారు ఏయ్ నాగేశ్వర్ అంటున్నారు, ఏంటి సార్... మంత్రిగారు మాట్లాడే పద్ధతి ఇదేనా సార్ ...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ రావు గారూ...

శ్రీ కె. పార్థసారధి ః ఏ నాగేశ్వరరావా.... ఎవరన్నారు ... నేను ఎక్కడా ఏ నాగేశ్వర రావు అనలేదే. మీ ఫ్రెండ్స్ ఎవరైనా అన్నారేమో ... నేను అనలేదు సార్...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః మేమెందుకు అంటాము ...

శ్రీ కె. పార్థసారధి ః నాగేశ్వరరావు గారు నేను గౌరవ సభ్యులను నేను పేరుతో పిలవలేదు సార్, మీ ఫ్రెండ్స్ ఎవరైనా పిలిచారేమో, నాకు తెలియదు...

డా. కె. నాగేశ్వర్ ః  సార్ రికార్డులు తీయండి ...

శ్రీ కె. పార్థసారధి ః  తీయండి సార్... నేను అన్నానేమో చూడండి సార్...

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ ః  సార్, మేము రికవరీ చేయవద్దు అంటే మమ్మల్ని బెదిరిస్తారా?  ఆయన అన్న మాటలను విత్‌డ్రా చేసుకోమనండి ...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః  ఇదేమీ బాగుండలేదు సార్ ...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇక్కడ మంత్రిగారు మాట్లాడుతూ,  ముఖ్యమంత్రిగారికి టైం లేదు, ఆయన బిజీగా ఉన్నారంటే, మేము ఒప్పుకుంటాము...కానీ...

MR. CHAIRMAN:  Officer is in Uttar Pradesh…..

SRI B. MOHAN REDDY:  Sir, I do agree. మేము దానికి ఒప్పుకుంటున్నాము.  కనీసం, ఒక టీచర్ ఎం.ఎల్.సి.లకు ....

డా. కె. నాగేశ్వర్ ః  మేము రేపటినుండి బయట కొన్ని వందల సార్లు చెపుతాము సార్...

(ఉపాధ్యాయ ఎం.ఎల్.సి.ల నుండి అంతరాయం)

శ్రీ బి. మోహన్ రెడ్డి ః  సార్, ఇందులో ఒకటి ఏమిటంటే –  ముఖ్యమంత్రిగారు  బిజీగా ఉన్నారు కాబట్టి, ఆయనకు తీరికని బట్టి ఒక తేదీని నిర్ణయించి, ఆ రోజున ముఖ్యమంత్రిగారితో టీచర్ ఎం.ఎల్.సి.లు, మనమందరం కలిసి మాట్లాడదామంటే – ఆ పద్ధతి ఎలా ఉంటుంది సార్... ఇక రెండవది – మంత్రిగారు మాట్లాడుతూ, ఏ ముఖ్యమంత్రి ఎక్కడా హామీయే ఇవ్వలేదన్నారు... దానిమీద స్టాండ్ అయ్యి ఉండమనండి సార్, రికవరీ చేస్తామని ప్రకటన చేయమనండి, మేము మళ్ళీ అడిగితే, నాలిక కోసుకుంటాము సార్... మాదగ్గర దమ్ముంటే, శక్తి ఉంటే.... సార్, మేము చాలా ప్రభుత్వాలను చూశాము...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః  మోహన్ రెడ్డి గారు,  మీరు ఇప్పుడు ఒక మాట అన్నారు... ఒన్ మినిట్ ...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అలా కాదు సార్... మేము అడిగినదానిలో అప్రజాస్వామికం ఏదన్నా ఉంటే, మీరు జీవోలు ఇస్తారు, ప్రభుత్వం జీవోలు ఇస్తుంది. వాళ్ళు ఏళ్ళ కొద్దీ తిన్న తరువాత వన్ ఫైన్ మార్నింగ్ అది రికవరీ అంటే, ఇది ప్రజాస్వామ్యం సార్... మంత్రిగారు అంటారు, 293 మంది ఒప్పుకున్నారు, చట్ట సభలు అంటారు... చట్టాలు చాలాసార్లు మారాయి సార్... పార్లమెంట్‌లో మారలేదా, ఎన్ని చట్టాలను మనం మార్చలేదు, ఎన్ని యాక్ట్‌లను మనం మార్చలేదు... చట్టాలను మార్చడానికి ఈ సభలు ఉన్నాయి కదా...

మిస్టర్ ఛైర్మన్ ః మోహన్ రెడ్డి గారు, మీరు అందరి తరపున ఒక మాట చెప్పారు. మంత్రిగారు, సంబంధిత ఆఫీసర్ యూ.పీ.లో ఉన్నారన్నారు, తరువాత ముఖ్యమంత్రిగారితో కలిసి మాట్లాడదామన్నారు, నాకు గుర్తు ఉంది. మోహన్ రెడ్డి గారూ! గతంలో ముఖ్యమంత్రిగారు ఇదే విషయాన్ని హౌజ్‌లో చెప్పారని అన్నారు. అప్పుడు సంబంధిత మంత్రి కూడా మరొకసారి సిఎం గారితో మాట్లాడి, టైం కేటాయించి, హౌజ్‌లో మాట్లాడతామని కూడా అన్నారు కదా!

శ్రీ బి. మోహన్ రెడ్డి ః సార్, అసలు పట్టించుకునే నాధుడే లేడు ...

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడే అన్నారు కదండీ, యు.పి. నుండి ఆఫీసర్ వచ్చారని, ఎలక్షన్స్ అయిపోయినాయి, 18వ తారీఖు వరకూ పోలింగ్ ఉంది, రిజల్ట్ ఉంది. 18వ తారీఖు తరువాత త్వరలోనే ఒక తేదీని ...

(అంతరాయం)

MR.CHAIRMAN: I will speak with the Hon'ble Chief Minister, because his name repeatedly came on the Floor of the House. కేవలం ఆయన అగ్రీ అయ్యారని మీరన్నారు. నేను అప్పుడు కూడా అన్నాను. ముఖ్యమంత్రిగారితో అంటే కష్టం అవుతుందని నేను కూడా అప్పుడు అన్నాను... కాబట్టి నేను కూడా మాట్లాడతాను. Mohan Reddy Garu, definitely I will take the issue very seriously.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ఈ రికవరీ ఇవన్నీ చాలా కష్టం. మీరన్నది అర్థమైంది....

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః సార్, మంత్రిగారన్నారు. ఈ యాక్ట్‌ను సవరించాలంటే...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః సార్, ఫలానా టైంకు సి.ఎం.తో మీటింగ్ అంటే...

మిస్టర్ ఛైర్మన్ ః చేద్దాం సార్... ఎల్.ఓ.పీ. గారు...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః ఈ విషయం మినిస్టర్ దగ్గర నుంచి సమాధానం రావడం లేదు...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః ఎప్పుడు చేస్తారు సార్, ఈ మీటింగ్స్ అయిపోయిన తరువాతా, ఏదో ఒక డెసిషన్ చెప్పమనండి ఇలా అయితే పాజిబులిటీ కాదు ఆ చట్టాలను, యాక్ట్‌లను సవరించండి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, మంత్రిగారు తమ డైరెక్షన్ ప్రకారంగా 13వ తారీఖుకల్లా ఒక డెసిషన్‌తో రమ్మనమని తమరు ఆర్డర్ వేశారు. ఎలక్షన్ డ్యూటీలో ఉన్నవాళ్లు అక్కడ ఉండిపోలేదు...

మిస్టర్ ఛైర్మన్ ః యూ.పి.లో ఉన్నారు...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అవును సార్, అధికారులు వస్తున్నారు, వెడుతున్నారు... అక్కడే ఉండిపోలేదు. ఏది ఏమయినప్పటికీ కూడా ఈ సెషన్‌లోనే దీని తాలూకు నిర్ణయాన్ని తెలియపరచాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే, మళ్ళీ సెషన్స్ అయిపోతే దీనిని పట్టించుకునే వాళ్ళు ఎవరూ లేరు. అందుచేతనే ఈ సెషన్స్ సమయంలోనే ఏ తేదీనాడు డెసిషన్ ఇస్తారో మంత్రిగారినే చెప్పమనండి రెండవది, ప్రస్తుతమైనా సరే, రికవరీస్‌ను ఆపుచేస్తామని ఒక హామీని ఇవ్వమనండి... అది కూడా లేకపోతే ఎలా? రికవరీస్ ఆపుచేయండని అడుగుతున్నాము, దానికి కూడా మీరు హామీ ఇవ్వడం లేదు. తరువాత ఈ సెషన్స్‌లోనే ఏ తేదీ నాడు డెసిషన్ చెబుతారో, ఆ డేట్‌ను చెప్పమనండి సార్.

MR. CHAIRMAN: I myself said that till 18వ తారీఖు వరకూ బిజీగా ఉంటారు కాబట్టి, దాని తరువాత ...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఇప్పటికయినా ఒక డేట్ చెప్పమనండి...

(సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు తమ స్థానంలో లేచి నిలబడ్డారు.)

మిస్టర్ ఛైర్మన్ ః శర్మ గారూ, నేను కూడా I came on record to inform you that, I will speak with the Hon'ble Chief Minister. ఈ ఇష్యూని ఏ విధంగా సాల్వ్ చేయాలో చూద్దాము. ఆయన అగ్రీ అయ్యారని మీరు అన్నారు కదా, మంచిదే. ఆయనతో మాట్లాడతారు. He said he would speak with the Hon'ble Chief Minister. ఆ ఆఫీసర్ పేరు ఏదో ఉంది కదండీ... శివశంకర్ ...

శ్రీ కె. పార్థసారధి ః అవును సార్, శివశంకర్.

MR.CHAIRMAN: Mohan Reddy Garu. I think the concerned officer is in election duty at Ghaziabad. I will take this issue very seriously.

(అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి ః సార్, ఎల్.ఒ.పి. గారు చెప్పినట్లు, అధికారులు ఎలక్షన్స్ డ్యూటీ అయిపోయిన తరువాత రాలేదు. వాళ్ళు హైదరాబాద్ వచ్చారేమో కానీ, ఇంకా డ్యూటీలోకే రాలేదు అధ్యక్షా. కేవలం ఇన్‌ఛార్జ్ ఉన్నారు. నిన్ననే ఆయన డ్యూటీలో జాయినయ్యారు కాబట్టి, తరువాత ప్రిన్సిపాల్ సెక్రటరీ కూడా క్రొత్త కాబట్టి, వారికి పూర్తి అవగాహన లేదు, అధికారపూర్వకంగా మేము నిర్ణయం తీసుకోలేదు కానీ, ముఖ్యమంత్రిగారి డేట్ కోసం ఆల్‌రెడీ వారు లేకపోయినా, వారికి ఫైలును పంపించడం జరిగింది. తప్పకుండా ఈ హౌజ్ పూర్తి అయ్యే లోపల ముఖ్యమంత్రిగారితో కొంత సమయం తీసుకుని, మీటింగ్ అరేంజ్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః ఇది ఎక్స్‌టర్నల్ ఎఫెయిర్ సార్, ముఖ్యమంత్రిగారితో వారు మాట్లాడుకుని, డెసిషన్ తీసుకుంటారు. ఈ సెషన్స్ జరిగే లోపల ఒక డెసిషన్‌ను హౌజ్‌లో చెప్పమనండి... హౌజ్ అయ్యే లోపల మీటింగ్ వేస్తామని అంటున్నారు. మీటింగ్ కాదు, మీ డెసిషన్ చెప్పడానికి ఎప్పుడు డేట్ ఇస్తారో చెప్పమనండి సార్.

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, ఒక మీటింగ్ అయితే డేట్ చెప్పగలం గానీ, ఇందులో లీగల్ ప్రాబ్లమ్స్ కూడా చాలా ఉన్నాయి. ఒకసారి మీరు కూడా ఆలోచించండి... ప్లీజ్ సార్, మీరందరూ అలా భయపెట్టేస్తే ఎలా సార్...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః మేమేమీ భయపెట్టడం లేదు...

డా. కె. నాగేశ్వర్ ః మీ మంత్రులే మమ్మల్ని భయపెట్టిస్తున్నారు... మీ మంత్రులే మమ్మల్ని ఏయ్ అంటున్నారు...

(అంతరాయం)

శ్రీ కె. పార్థసారధి ః అధ్యక్షా, నేను రికార్డులలోకి వెడుతున్నాను, నేను నాగేశ్వరరావుగారి పేరును ఎత్తలేదు...

డా. కె. నాగేశ్వర్ ః నేను కూడా మిమ్మల్ని అనలేదు... ఎవరన్నారో తేల్చండి సార్...

శ్రీ కె. పార్థసారధి ః రైట్ సార్...

డా. కె. నాగేశ్వర్ ః ఎవరో ఒకరు అన్నారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః కనీసం ఒక మంత్రిగారు, ఒక క్యాబినెట్ ...

శ్రీ కె. పార్థసారధి ః సార్, ఇది నాలుగు సంవత్సరాలలో, ఐదు సంవత్సరాలలోనో వచ్చిన సమస్య కాదు అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః సార్, ఆ మాట ఒక క్యాబినెట్ మంత్రిగారు అన్నారు... ఏయ్ అని అన్నారు... వారికి కనీసం సారీ చెప్పాలన్న ఆలోచన ... కనీస మర్యాద అది...

శ్రీ ఎస్. శైలజానాథ్ ః మర్యాద గురించి మాట్లాడుతున్నారు... వారు కొంపలు ముంచుతున్నారు అన్నారు సార్...

(అంతరాయం)

శ్రీ ఎస్. శైలజానాథ్ ః నేను చెప్పేది వినండి సార్... నేను కొంప ముంచుతా, కొంప ముంచుతారా అనే పదం వాడితే... ఏంది నాగేశ్వరరావు అన్నాను, మరి ఆయనకు ఏ విధంగా వినపడిందో కానీ ...

(అంతరాయం)

శ్రీ ఎస్. శైలజానాథ్ ః సార్, నేను ఏంది నాగేశ్వరరావు అన్నాను... నాకు నాగేశ్వరరావుగారి మీద చాలా గౌరవం ఉంది... నేను ఏం నాగేశ్వరరావు అంటే, మీకు ఏం వినపడిందో గానీ, I am sorry. నేను ఏం నాగేశ్వరరావు అన్నాను...

***ఉ.10.30***

డా ఎస్. శైలజానాథ్: అధ్యక్షా! నాగేశ్వర్ గారిమీద నాకు గౌరవం ఉంది. కొంపముంచుతున్నారు అని అంటుంటే, ఏంది నాగేశ్వర్ అన్నాను. కానీ ఏయ్ నాగేశ్వర్ అని అనలేదు. బహుశా మీకు అలా వినిపించి ఉండొచ్చు. నేను అమర్యాదకరంగా మాట్లాడాను అని వారు అనుకుంటే ఖచ్చితంగా I am very sorry.

(అనంతరం సభ్యులు సర్వశ్రీ బి. మోహన్‌రెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, విటపు. బాలసుబ్రమణ్యం, డా.కె. నాగేశ్వర్ తదితరులు "డేట్ చెప్పమనండి", "రికవరీ ఆపుచేస్తున్నామని హామీ ఇవ్వమనండి" అంటూ వెల్ దగ్గరకు వచ్చి నిలుచున్నారు.

(అంతరాయం)

డా ఎస్. శైలజానాథ్ ( సింగనమల ) : అధ్యక్షా! ఒక్కనిమిషం, ఈ సమస్య ఈ ప్రభుత్వంలోనో లేక గత 5,6 సంవత్సరాలుగా ఉన్నటువంటిది కాదు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: కాబట్టే కదా సార్.

శ్రీ కె.పార్థసారథి: అధ్యక్షా! వారిని కూర్చోమనండి.

డా కె.నాగేశ్వర్: రికవరీ చేస్తే కూర్చుంటాము.

(వెల్ దగ్గర సర్వశ్రీ బి. మోహన్‌రెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, విటపు. బాలసుబ్రమణ్యం, డా.కె. నాగేశ్వర్ తదితర టీచర్ ఎం.ఎల్.సిలు, "సార్ మేము ఎప్పుడయినా వెల్‌లోకి వచ్చామా", ఇదే విషయం మీద రెండు సార్లు వచ్చాము, "డేట్ ఇవ్వమనండి మేము సీట్లలోకి వెళతాము" అని గౌరవ అధ్యక్షులను కోరసాగారు)

డా ఎస్. శైలజానాథ్: సమాధానం చెపుతారు, కూర్చోండి.

శ్రీ కె.పార్థసారథి ( పెనమలూరు ) : అధ్యక్షా! దీని మీద ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్య కాదు. 1987 నుండి ఉన్న సమస్య. ఇదే సబ్జెక్టు మీద దాదాపు రెండు సార్లు యాక్ట్‌లు వచ్చాయి, ఒకసారి అమెండమెంట్ అయి కోర్టులో కేసు పెండింగు ఉంది. ఈ విషయంలో కొంత మంది టీచర్లు Writ Petition దాఖలు చేసారు, అదికూడా పెండింగులో ఉంది. అప్పుడు ఈ విషయాన్ని ఫైనాన్సు, లీగలు డిపార్టుమెంటువారు రిజక్టు చేసారు. ఇప్పుడు మళ్ళీ పునః పరిశీలించి, ముఖ్యమంత్రిగారు దీని మీద హామీ ఇచ్చి ఉంటే తప్పకుండా .... వినండి.... ఒక్క నిమిషం ......

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు : అధ్యక్షా! స్వర్గీయ శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పట్టుపడితే అమెండమెంట్ వచ్చింది.

శ్రీ కె.పార్థసారథి: అధ్యక్షా! అమెండమెంటు వచ్చి...... స్వర్గీయ శ్రీ రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత .......

శ్రీ విటపుబాలసుబ్రమణ్యం: అధ్యక్షా! ఈ చరిత్ర అంతా ఎందుకు.

శ్రీ కె.పార్థసారథి: అదే సార్, ఈ సెషన్ లోపల, 27 వతారీఖు ఇస్తాము. వారికి (ప్రతిపక్షం) అనుకూలంగా ఉండే సమాధానమే కావాలా? లేదా, న్యాయపరంగా లీగల్, ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు క్లియర్ చేసిన ఆర్డర్ కావాలా. ముఖ్యమంత్రిగారితో సంప్రదించాలి అంటే ముఖ్య మంత్రిగారిని అడిగి చెపుతాను. లేదా డిపార్టుమెంటు వారి నిర్ణయం చెప్పమంటే సంబంధిత శాఖల వారితో ఒక మీటింగు ఏర్పాటు చేసుకుని 27వ తారీఖు వరకు నేను సమాధానం చెపుతాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) అధ్యక్షా! 27వ తారీఖు అని చెప్పారు కానీ, 29వ తారీఖున సమావేశాలు పూర్తి అవుతాయి, చర్చకు అవకాశం ఉండదు.

శ్రీ కె.పార్థసారథి: అధ్యక్షా! 2005 సంవత్సరానికి ముందు ఎటువంటి రికవరీ చేయము.

(సభ్యులు సర్వశ్రీ బి. మోహన్‌రెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, విటపు. బాలసుభ్రమణ్యం, డా.కె. నాగేశ్వర్ తదితరులు 27వ తేదీ విషయమై తమ అసమ్మతిని తెలియచేశారు, అంతరాయం)

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా! యాక్ట్ 8, యాక్ట్ 12 పైన.

DR S. SAILAJANATH: What is this sir? Let him go to his seat and talk.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా! రెండు యాక్ట్‌ల గురించి క్లారిటీ ఇవ్వమనండి. నన్ను సస్పెండు చేయండి. సమస్య పరిష్కారం కానప్పుడు ఎందుకు సార్.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: శ్రీధర్‌బాబుగారూ.

శ్రీ డి.శ్రీధర్‌బాబు ( మంథని ) : మోహన్‌రెడ్డిగారూ మీరు కూర్చోండి. అధ్యక్షా, అసలు ఈ రాష్ట్రప్రభుత్వం . . .

మిస్టర్ ఛైర్మన్: మోహన్‌రెడ్డిగారు కూర్చోండి.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: రూపాయికి కిలో బియ్యం అంటున్నారు, పథకాలు అంటున్నారు, కానీ టీచర్ల సమస్యలు పరిష్కారం కావడంలేదు.

MR.CHAIRMAN: Mohan Reddy Garu. Please, go to your seat.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: గౌరవ శాసన మండలి సభ్యుల ఆవేదనని మేము అర్థం చేసుకున్నాము. అంతకంటే ఎక్కువ ఆవేదన మాకు కూడా ఉంది. సమస్య పరిష్కారం కావలసి ఉంది. ఈ విషయంలో ప్రిన్సిపాల్ సెక్రటరీగారు, కమీషనరుగారు అందుబాటులో లేకపోవడం వల్ల, మీరు గడువు ఇచ్చిన తేదీవరకు(13వ తారీఖు) పూర్తి స్థాయిలో సమస్యని పరిష్కరించలేక పోయాము. 27వతారీఖు వరకు సమస్యను పరిష్కారం చేసే యోచనలో ఉన్నాము. 29వ తారీఖు సమావేశాలు పూర్తి అవుతాయి కానీ, 27 వ తారీఖు నాడే కాటగారికల్‌గా . . . . ఇన్ని రోజులు ఆగారు, సభ్యులు సహకరించాలని కోరుతున్నాము. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మీనింగ్‌ఫుల్ ఎక్సరసైజ్ చేయాలని ఉంది. టీచర్ల విషయంలో తప్పనిసరిగా సానుకూలతతో స్పందిస్తామని మంత్రిగారు చెప్పారు.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అంటే ఇంకా రెండు సంవత్సరాలు ఆగమంటారు అంతేకదా.

శ్రీ డి.శ్రీధర్‌బాబు: మోహన్‌రెడ్డిగారూ, గౌరవ శాసనమండలి సభ్యులు ఆవేదనని మేము అర్థం చేసుకున్నామని చెప్పాము. మీరలా మాట్లాడితే ఎలాగండీ, ఇప్పుడు టీచర్ల విషయంలో పూర్తి స్థాయిలో ........

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా! రికవరీ ఇచ్చాము అన్నారు, కానీ రిటైర్ అయిన వారి పరిస్థితి ఏంటి. ఒక్కసారి ఆలోచించండి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు: అధ్యక్షా! బైఎలక్షన్లు ఉన్నాయి కాబట్టి 27 వతారీఖు వరకు సమయం తీసుకున్నాము, ఇన్ని రోజులు ఓపిక పట్టారు It's a matter of seven to nine working days. Please cooperate.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: 21కి ఎలక్షన్లు అయిపోతాయికదా, 22వ తారీఖు పెట్ట మనండి. 27వ తారీఖు వరకు ఎందుకండి, లాస్ట్ వరకు . .

శ్రీ డి. శ్రీధర్‌బాబు: లాస్ట్ వరకు ఉన్నాకూడా మీకు సొల్యూషను దొరుకుతుంది కదా. ఈ విషయంలో మేము పాజిటివ్‌గా ఉన్నాము. ఇన్ని రోజులు ఆగారు. 27వ తారీఖు వరకు సమయం ఇవ్వమని కోరుతున్నాము. తప్పకుండా 27వ తారీఖు వరకు ఒక మీనింగ్‌ఫుల్ సొల్యూషన్ తీసుకురావడానికి అన్ని విధాలా శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాము. టీచర్ల విషయంలో కూడా, వారు సమాజంలో ఒక ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారు. వారి ఆవేదనని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్నాము. వారి విషయంలో కూడా సానుకూలంగా స్పందించడం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. 27 వతారీఖువరకు ఆగమని వారిని కోరుతున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానికసంస్థలు ) : అధ్యక్షా! 2005వ సంవత్సరం తరువాతనే రికవరీ అమలు చేస్తామని మంత్రిగారు ఒక హామీ ఇచ్చారు. 2005వ సంవత్సరానికి ముందు డిడక్షన్లు జరగలేదు. 2005 వ సంవత్సరం తరువాత కూడా గ్రాంటిన్ ఎయిడ్‌లోకి వచ్చిన వారికి మాత్రమే ఈ చట్టము వర్తింప చేస్తామని హామీ ఇవ్వమనండి. అంతకు ముందువున్నవారికి వర్తింప చేయమని కాటగారికల్‌గా హామీ ఇవ్వమనండి సార్ చాలు.

10:40AM

శ్రీ బి. మొహన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వం వారు జి.వో. నెం. 340 ని అప్‌గ్రేడ్ చేసి రెండు యాక్ట్స్ తీసుకురావడం జరిగింది.

MR.CHAIRMAN: Mohan Reddy Garu. I have allowed the Minister to present his full statement during the Question Hour. But, during the Question Hour I should not allow anything. After Question Hour, Statement can be made by the Minister under Rule 306. I know the rule very well and we are implementing it. While, Minister is speaking I didn't allow him also.

శ్రీ బి. మొహన్ రెడ్డి ః అధ్యక్షా, 306 మీద రాలేదు ఇది.

మిష్టర్ ఛైర్మన్ ః ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ స్టేట్‌మెంటు కావాలంటే, Statement can be made by the Minister under Rule 306.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, ప్రభుత్వం వారు మెమోలు ఇచ్చాము అంటున్నారు, అవి మెమోలు కాదు, జి.వో.లు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, రెండు యాక్ట్స్ పైనా రికవరీ ఉన్నది, మంత్రి గారిని ఎప్పటినుండి రికవరీ చేయరో క్లియర్‌గా చెప్పమనండి.

శ్రీ కె. పార్థసారథి ః అధ్యక్షా, తప్పకుండా 2005 ముందు యాక్టు 1, యాక్టు 37 ప్రకారం రికవరీ చేయము.

శ్రీ వట్టి వసంత కుమార్ ( ఉంగుటూరు ) ః అధ్యక్షా, ఆరుగురు మంత్రులు, ఎనిమిది మంది ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ గురించి సుప్రీంకోర్టులో జరిగిన వ్యవహారం మీద ప్రస్తావించదలుచుకున్నాను. మొదటగా నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, ఇది పెద్దల సభ, ఈ పెద్దల సభలో ఉన్న సభ్యులందరు కూడా విజ్ఞతతోటి, వివేకంతోటి విషయాన్ని అవగాహన చేసుకొని పరిపూర్ణంగా మాట్లాడుతారనే భావన ప్రజలందరిలో ఉంది, అది వాస్తవము అని నిరూపించవలసిన బాధ్యత మనందరి మీద కూడా ఉంది. ఇంతకు ముందు లీడర్ ఆఫ్ ది అపోజిషన్, శ్రీ దాడి వీరభద్రరావు గారు ప్రస్తావించినట్లుగా, శ్రీ సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి సి.బి.ఐ. స్పెషల్ కోర్టులో, ఎనిమిది మంది ఐ.ఏ.ఎస్. అధికారులని, ఆరుగురు మంత్రులని సి.బి.ఐ. విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ ఒక పిటీషన్ వేయడం జరిగింది. ఆ పిటీషన్‌లో స్పెషల్ కోర్టు క్లారిటీ తోటి The Learned Judge in the Special Court dismissed the said application as it is beyond the scope of the powers of the Hon'ble Court to give such directions to an investigating agency. నా దగ్గర సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్ కూడా ఉన్నాయి, అది కూడా నేను quote చేస్తున్నాను. స్పెషల్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ మీద సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టుకు అప్పీల్ చేశారు. హైకోర్టుకు అప్పీల్‌కి వెళ్లినప్పుడు, క్రింద కోర్టు ఇచ్చిన జడ్జిమెంటును confirm చేస్తూ, We are satisfied with the reply given by the Central Bureau of Investigation and as the Central Bureau of Investigation is taking everything into cognizance, we are supporting the decision taken by the Lower Court. తరువాత సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది. సుప్రీం కోర్టులో డివిజన్ బెంచ్ "Issue Notice" అనే రెండు పదాల ఆర్డర్‌ను మాత్రమే జారీ చేసింది. Issue notice means, please refer to the context of the issue. The Appeal of the Petitioner is to give a direction to the Central Bureau of Investigation. దీనిలో పార్టీ సి.బి.ఐ. Prior గా ఈ పధ్నాలుగు మందిని సి.బి.ఐ. పరిధిలోకి తీసుకురావాలని మరియు ఎస్.ఎల్.పి.లో కూడా ఇదే prior గా వేయడం జరిగింది. Normal గా the procedure of the Hon'ble

Supreme Court is to issue a Notice అంటే the learned Judges wanted to hear the version of the other parties. "You please file your Counters" అని దానిలో ఉన్న భావన. సుప్రీం కోర్టు ప్రోసీడింగ్స్ అదే రకంగా జరుగుతూ ఉంటాయి. ఈ రోజు సుప్రీం కోర్టు దీని మీద Mala-fide attributes చేసినట్టు లేకపోతే prima facie క్రింద evidence establish అయినట్టు, దీనిలో భాగంగా ఈ ఆరుగురు మంత్రులు రాజీనామా చేయాలి, ఎనిమిది మంది అధికారుల మీద చర్యలు తీసుకోవాలని అనడం భావ్యం కాదు. ఇది కేవలం రాజకీయ పరంగా బురద జల్లే కార్యక్రమంగా జరుగుతుంది. మళ్లీ ప్రతిపక్ష సభ్యులు ఈ 26 జి.ఓ. లని హౌజ్‌లో పెట్టి చర్చించాలని కోరుతున్నారు. మనకు లెజిస్లేచర్ మీద నమ్మకముండి, మనము లెజిస్లేచర్‌లో భాగస్వాములుగా, ఈ లెజిస్లేచర్‌లోనే ప్రభుత్వానికి సంబంధించిన అన్ని వ్యవహారాల్ని సక్రమంగా చర్చించి నడిపించుకోవాలనే భావన గాని ఉంటే, గౌరవ ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన పార్టీ సభ్యులు Deputy Floor Leader in the Legislative Assembly and an Ex-Member of Parliament, approached the Hon'ble High Court and they have filed an Appeal stating that, it's an established one. When the Hon'ble Supreme Court has said "Issue Notice" so now, the matter is within the purview of the Hon'ble Supreme Court. సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకొని కౌంటర్‌ని ఫైల్ చేయమన్నప్పుడు, విషయము సబ్ జుడీస్ అయినప్పుడు, ఈ సబ్ జుడీస్ అయిన విషయాన్ని, ఈ హౌజ్‌లో చర్చించమనడం ఎంత వరకు భావ్యం? We are transparent and we are clean. 100% we are going to abide by whatever decision or direction that would be given by the Hon'ble Supreme Court. ఈ సంధర్భంగా రెండు పేర్లు నేను ప్రస్తావించదలుచుకున్నాను, ఇంతకు ముందు EMMAR కేసులో జగతి పబ్లికేషన్స్ వారు వివిధ రకాలైన కోర్టులకు వెళుతూ, హైకోర్టుకు వెళ్లినప్పుడు డినై అయితే, సుప్రీం కోర్టుకు కూడా వెళ్లడం జరిగింది. ఏమని Seeking the Hon'ble Court to give a direction to the Central Bureau of Investigation చంద్రబాబు నాయుడు గారి టైము నుండి కూడా దీనిని ఎంక్వైరీ చేయాలని చెప్పడం జరిగింది. కౌంటర్‌లో సి.బి.ఐ. వారు చంద్రబాబు గారి టైము నుండి కూడా మేము ఎంక్వైరీ చేయడం జరుగుతుందని చెప్పారు. The Hon'ble Supreme Court stated that it was satisfied. It doesn't mean that చంద్రబాబు గారి టైము నుండి ఎంక్వైరీ చేయమంటే, చంద్రబాబు నాయుడు ఇందులో దోషి, తప్పు చేశాడు అని ఎస్టాబ్లిష్ కాలేదు, ఆయన దోషి అని మేము ఎక్కడ అనడం లేదు. So is the case here. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయములో ద్రోణంరాజు సత్యనారాయణ గారు దాదాపు వంద అభియోగాలతో హైకోర్టుకు వెళితే, ఏడు అభియోగాల్లో ఐదుగురు జడ్జీల ధర్మాసనముతో అప్పుడు ఎన్.టి. రామారావు గారు రాజినామా చేయలేదు. అలాగే చంద్ర బాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లిక్కర్ స్కామ్ కేసులోను, ఏలేరు ల్యాండ్ అక్విజిషన్ కేసులోను prima facie there is an evidence అని కోర్టుల్లో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు గారు రిజైన్ చేయలేదు. కేవలం రాజకీయమైన దురుద్దేశంతోటి మంత్రులు రాజీనామా చేయాలి, అధికారుల మీద చర్యలు తీసుకోవాలని చెప్పిన మాటలు భావ్యం కాదు. అధికారులు ఎనిమిది మంది సీనియర్ మోస్ట్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ వారు in the cadre of the Principal Secretary ఈ రోజు

బ్యూరోక్రసీ డీమోరలైజ్ చేయడానికి చేసే ప్రక్రియ అని నేను అనుకుంటున్నాను. గవర్నమెంటు functioning ని పూర్తిగా నిలిపి వేయాలి, ప్రభుత్వాన్ని అసలు నడవనీయ కూడదనే దురుద్దేశంతో ఈ రకమైన అభియోగాలు చేస్తున్నారు. ఇది సబబు కాదు, దయచేసి Let us await till the ultimate finding either by the Central Bureau of Investigation or by the Hon'ble Supreme Court. We will abide by the law and we will abide by the Justice దీనిలో ఏ ఒక్క మంత్రి కూడా దోషి అని తేలితే, స్టే మాత్రము తెచ్చుకోమని సగర్వంగా, ఆన్ రికార్డ్ ఘంటా పదంగా చెబుతున్నాను. ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులకు అన్నింటిలో స్టే తెచ్చుకోవడం పరిపాటిగా ఉండేది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పాల్సినది అంతా చెప్పారు, మమ్మల్ని మాట్లాడ వద్దంటారు. నేను రెండు నిమిషాలు మాట్లాడితే, మంత్రిగారు పదిహేను నిమిషాలు మాట్లాడారు.

శ్రీ వట్టి వసంత కుమార్ ః అధ్యక్షా, గౌరవ ప్రదమైన ఆరుగురు మంత్రులు ఎనిమిది మంది సీనియర్ ఆఫీసర్స్ అయిన ప్రిన్సిపాల్ సెక్రెటరీస్ మీద ఆన్ రికార్డు మీరు కొన్ని అభియోగాలు చేయడం జరిగింది. ఇది రికార్టులో ఉంది కాబట్టి, సరి చేసుకోవాల్సిన అవసరం మన మీద ఉంది. వాస్తవాలను తెలుసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఉన్న నిజాలు నేను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అడ్జర్న్మెంట్ మోషం డిస్ అలో చేసి కూడా ఆన్ రికార్డు వారి మాటలు వెళ్లే రకంగా తమరు అలో చేశారు, ఎందుకు చేశారన్నట్టుగా నేను అభియోగం చేయట్లేదు.

10.50 am.

వట్టి వసంతకుమార్ః సార్, తమరు వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తర్వాత కూడా on record ఈ మాటలన్నీ వెళ్లేలా తమరు అనుమతించారు. నేను అభియోగం చేయడం లేదు. with your kind permission, I am only trying to set the records straight.

మిస్టర్ ఛైర్మన్ః వీరభద్రరావుగారూ, ఇక వదిలేయండి. ఈ డిస్కషన్ అయ్యేది కాదు పోయేది కాదు.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, records straighten చేయాలి. లిక్కర్ రేట్లు పెంచారనే ఉద్దే శ్యంతో అప్పుడు ఎసిబి వాళ్లు కోర్టులో కేసు వేశారు. ఎసిబి కేసు వేసిన తర్వాత – అందులో prima facie ఏమీ లేదని, ఎంక్వైరీ చేయవలసిన అవసరం ఏమీ లేదని, చంద్రబాబు నాయుడు గారిని విచారించవల సిన అవసరం కూడా ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన నిర్ణయమే ఇది, దాన్ని వీళ్లు ఖాయపరచా రని హైకోర్టు వాళ్లు నిర్ధారణ చేయడం జరిగింది. అది అంతటితో ముగిసిపోయింది. నేను మంత్రిగారిని డిమాండ్ చేసేదేమంటే – రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినటువంటి 26 జీఓల విషయంలో, వాటిని ఎందుకు ఇచ్చారో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి వుంది. ఈరోజు సిబిఐ విచారణ చేయిస్తోంది,

అది సిబిఐ తాలూకు తలనొప్పి, మాకేం సంబంధం లేదనే పద్ధతిలో గాకుండా ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలి. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రజలకు ఆన్సరబుల్. ఆరుగురు మంత్రులకు నోటీసులు ఇవ్వమని ఈరోజు సుప్రీంకోర్టు చెప్పడం జరిగింది. ప్రైమాఫసీ లేకుంటే నోటీసులు ఇవ్వమని సుప్రీంకోర్టు చెప్పి ఉండేది కాదు. అడ్మిషన్ స్టేజి లోనే కేసును కొట్టిపడేస్తారు. ఆవిధంగా కొట్టిపడేయకుండా నోటీసులు జారీ చేయమని చెప్పడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంలో వున్న ఆరుగురు మంత్రులు ప్రత్యేకంగా బాధ్యులు. వాళ్లు ఆ జీఓలను ఎందుకు ఇచ్చారు, ఏ పరిస్థితుల్లో జారీ చేశారో ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది. ఆ జీఓలకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను సభలో పెట్టమని అడుగుతున్నాం . సుప్రీంకోర్టు వాళ్లు బాధ్యతగా ఈ ఆరుగురు మంత్రుల నుండి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయమని నోటీసులు ఇచ్చారు కాబట్టి ఈ మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మేము మరొకసారి డిమాండ్ చేస్తున్నాం .

SRI VATTI VASANTHA KUMAR: Sir, let me correct the Leader of Opposition. Hon'ble Supreme Court proceedings, దాని విధానాల పట్ల గౌరవ ప్రతిపక్ష నాయకునికి కొంత అవగాహన అవసరం. The case has not been admitted. When the case has come before the Division Bench, before admitting, whether to admit or to deny అన్న దానికి 'file Counter' అని అన్నారు. File Counter అంటే other version ఏమిటనేది వాళ్లు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే they can either admit or reject it summarily. That is the procedure of the Hon'ble Supreme Court. అందులో ప్రైమాఫసీ ఉంది కాబట్టే వీళ్ల మీద ఇది చేయమన్నారని లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడుతున్నారు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అడ్మిట్ అయితే రాజీనామా చేస్తారా?

శ్రీ వట్టి వసంతకుమార్ః నేను రెండు, మూడు కేసులు సోదాహరణంగా వివరించాను. Prima facie establish అయిన కేసుల్లో కూడా రాజీనామా చేయలేదు గతంలో. యన్.టి.రామారావు గారికి సంబంధించిన ఏడు కేసుల్లో prima facie establish అయిందన్నారు, అలాగే చంద్రబాబు నాయుడు గారి కేసుల్లో కూడా prima facie establish అయిందన్నారు, వాళ్లు రాజీనామా చేయలేదే! ఆ కేసులన్నీ హైకోర్టు కొట్టేసిందని ఇప్పుడు లీడర్ ఆఫ్ అపోజిషన్ చెబుతున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః రాజశేఖర్ రెడ్డి గారు ముద్దాయని సిబిఐ డిక్లేర్ చేసింది. అనేక మంది అధికారులు జైలు పాలయ్యారు, దానికి మంత్రులు బాధ్యత వహించరా? జీఓ ల జారీకి సంబంధిత మంత్రులు తమ తాలూకు బాధ్యత వహించరా? మంత్రులందరూ కూడా అందులో బాధ్యులే. కేవలం అధికారులను మాత్రమే scapegoat చేయడం భావ్యం కాదు.

శ్రీ వట్టి వసంతకుమార్ః సార్, నేను సభకు విన్నవించుకుంటున్నాను. ఇది పెద్దల సభ, ఒక విచ క్షణతో ఈ సభ నడుస్తోందనే భావన ప్రజల్లో వుంది, ఆ భావనను మనం దయచేసి కాలదన్నుకోవద్దు. ఆ భావన ఆ రకంగా కొనసాగేలా మనం ఇక్కడ చర్చలు చేసుకుందాం . ఇక్కడ అర్థవంతమైన, ఆరోగ్యకర మైన చర్చలు జరగాలి.

MR.CHAIRMAN: Now, Question Hour. Question No.5989.

(సర్వశ్రీ పి. యాదగిరి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు.)

I have given you enough time, no discussion on this.

## రాజీవ్ విద్యామిషన్ ద్వారా విద్యార్థులకు యూనిఫార్మ్స్ సరఫరా

**ప్రశ్న నెం.5989 (21)**

శ్రీ కనుకుల జనార్థన్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ప్రాధమిక విద్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రాజీవ్ విద్యా మిషన్ పథకం క్రింద పాఠశాల విద్యార్థులకు యూనిఫారాలను అందిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో అనుసరిస్తున్న కార్య విధానం ఏమిటి ;

ఇ) రాష్ట్రంలోని అనేక పాఠశాలలకు నాసిరకం యూనిఫారాలను సరఫరా చేసిన విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకొన్న చర్య ఏమిటి ?

**ప్రాధమిక విద్యాశాఖ మంత్రి (డాక్టర్. ఎస్.శైలజానాథ్)**

అ) అవునండీ. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థలలోని 1 నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 2010-11 సంవత్సరానికి రెండు జతల యూనిఫారాలు సమకూర్చడమయింది. 2011-12 సంవత్సరానికి పిల్లలకు పాఠశాల యూనిఫారాలను సరఫరా చేసే ప్రక్రియ కొనసాగుతున్నది.

ఆ) 2010-11 సంవత్సరం విషయంలో, 06-01-2011 తేదీ గల పాఠశాల విద్య (పి.ఇ-ఎస్.ఎస్.ఎ) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.16లో ఉద్దేశించినట్లుగా పాఠశాల యూనిఫారాల సరఫరాకు సంబంధించిన కార్య విధానాన్ని పాటించడమయింది. 2011-12 సంవత్సరానికి సంబంధించి, పాఠశాల పిల్లలకు యూనిఫారాల సరఫరాను కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలననుసరించి చేపట్టడమయింది.

ఇ) ఒప్పందంలో భాగంగా యూనిఫారాలను రిప్లేస్ చేసినట్టి కొన్ని జిల్లాలలో కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయి.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ దశలో టిడిపి సభ్యులు సర్వశ్రీ పి. యాదగిరి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు వెల్‌లోకి వచ్చి – 26 జీఓలకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను సభలో పెట్టాలి అంటూ నినాదాలు చేశారు.)

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఆ 26 జీఓల తాలూకు నోట్ ఫైల్స్‌ను సభలో పెట్టమనండి. ఛైర్మన్ గారి ముందు పెట్టమనండి. మీరు peruse చేయడానికి అవకాశం కల్పించమని చెప్పండి.

శ్రీ వట్టి వసంతకుమార్ః సార్, తమరి ద్వారా సభా దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ మేటర్‌ను sub-judice చేసింది ప్రతిపక్షాలే. 26 జీఓలను సబ్‌జుడీష్ చేసిందీ ప్రతిపక్షాలే. ఈ జీఓలపై కోర్టులో వ్యాజ్యం వేసిందీ ప్రతిపక్షాలే. When the matter is sub-judice, how they are again demanding over this issue?

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, సభా సభ్యులకు ఎప్పుడూ కూడా హక్కు ఉంటుంది. సుప్రీంకోర్టులో కేసు వుంది కాబట్టి దానిపై చర్చించకూడదనేది తప్ప నోట్ ఫైల్స్ చూడకూడదని లేదు. ఆ ఫైల్స్‌ను మీముందు పెట్టమనండి, వాటిని పరిశీలించడానికి అవకాశం ఇవ్వమనండి. పారదర్శకంగా చేశామని అంటున్నారు కదా, ఇందులో ఏమీ లేదు, నేరాలు చేయలేదనే అభిప్రాయం వారికి వుంటే ఫైల్స్ ఇక్కడ పెట్టడానికి అభ్యంతరం ఏముంది? ఛైర్మన్ గారి ముందు ఫైల్స్ పెట్టమనండి.

SRI VATTI VASANTHA KUMAR: Sir, each and every copy of the Government Order is transparently placed on the Internet. Every G.O. can be accessible by the individual in the State by clicking the Mouse. అందులో జరిగిందేమీ లేదు. ఐదు సంవత్సరాల తర్వాత ఈరోజు ఆ విషయాన్ని తీసుకొచ్చి అర్జంటుగా ఆ జీఓలు ఇక్కడ పెట్టండంటున్నారు. ఈ సభ మీద మీకు గౌరవం వుండి వుంటే, ఈ శాసనసభను వదలేసి మీరు న్యాయస్థానాన్ని ఆశ్రయించి వుండేవారు కాదు. మీరు హైకోర్టుకెళ్లి రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో, మీకు సంబంధించిన పేపర్లలో పెద్ద పెద్ద అక్షరాలలో వేయించి లబ్ధి పొందాలనే ప్రయత్నం తప్ప ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదు, everything is transparent. Sir, it is not 26 G.Os, it is 33 G.Os out of 33 G.Os only 30 G.Os are being investigated by the Central Bureau of Investigation.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఆ 26 జీఓలు నాదగ్గర వున్నాయి. ఆ 26 జీ.ఓల తాలూకు నోట్ ఫైల్స్ పెట్టమనండి సభలో. నోట్ ఫైల్స్ సభ ముందు పెడితే అది సబ్‌జుడీష్ ఏమీ కాదు.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారిని కోరేదేమంటే – పాఠశాలల్లో రాజీవ్ విద్యా మిషన్ క్రింద 2010–11 నుంచి ఇప్పటి వరకు ఒకటవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు వారు ఇచ్చిన దుస్తులు...

(వెల్‌లో వున్న టిడిపి సభ్యులు .. "26 జీఓలకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను సభలో పెట్టాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

MR.CHAIRMAN: You are reminding me to adjourn the House. Now, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10.59 a.m. for 15 minutes.)

ఉ.11. 50

(తేనీటి విరామానంతరం సభ ఉ. 11.56ని.లకు ప్రారంభమయినది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

* * *

MR. CHAIRMAN: All the questions are deemed to have been postponed. Now, presentation of Petitions.

**PETITIONS**

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY (Assembly) : Chairman Sir, I am herewith submitting one Petition. The Petition submitted by the Zilla Grandhalaya Samstha, Y.S.R. District, that the employees demanding for implementation of G.O.Ms.No.915, Dated 29-07-1975, that all those employees were not getting their Family Pensions, G.P.F. amounts and also Medical Reimbursement etc. The Government has already passed the relevant G.O. but, they were not implementing. I, therefore, request you to implement all the G.Os that has already been passed by the Government.

(At that juncture, the Petition was presented to the Chairman)

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, శ్రీకాకుళం, ప్రకాశం మరియు ఆదిలాబాదు జిల్లాలలో రజకులకు జరిగిన అన్యాయాన్ని తమరి దృష్టికి తెస్తూ, సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, పిటీషన్‌ను తమరి ద్వారా సమర్పిస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లా పెనుబాక గ్రామంలో ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా బల్లల పండుగ చేసుకుంటున్న రజకులతో పెత్తందార్లు ఘర్షణ పడి రజకకుటుంబాలవారిపై సాంఘిక బహిష్కరణ విధించారు.

ప్రకాశం జిల్లా పెదడోర్నాల గ్రామంలో 23.2.2012న 26 సంవత్సరాల వయసుగల బాలగురవమ్మ అనే రజక మూగ యువతిని కొంతమంది కామాంధులు అత్యాచారం చేసి, హత్య చేయడం జరిగింది.

ఆదిలాబాదు జిల్లా కోటపల్లి మండలం, సూపాక గ్రామంలో 40 సంవత్సరాల వయసుగల ఏదునూరి మల్లయ్య అనే రజక వృత్తిదారుడు హత్యకు గురయ్యాడు. కావున, పై సంఘటనల వివరాలను పరిశీలించి, విచారణ జరిపించి రజక బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా ఇద్దరిని హత్య చేయడమైనది. వీటిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా రజకులను సాంఘిక బహిష్కరణ చేయడం చాలా దారుణం. అధ్యక్షా, రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషను సమర్పించడమైనది.)

12.00

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ( రాజాం ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు యిచ్చిన పిటిషన్ పెనుబాక గ్రామం, రాజాం మండలానికి చెందినది. రాజాం మండలం మా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. పిటిషన్‌దారులైన రజకులు ఏ చెరువును కావాలనుకుంటున్నారో, వారికి అనుకూలంగా సమస్యను పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి, మండల రెవెన్యూ అధికారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. వారికి ప్రస్తుతం ఏవిధమైన ఇబ్బంది లేదని, ఈ సమస్యను పరిష్కరించడం జరిగిందని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, సమస్య పరిష్కారం పేరుతో నేరస్థులను వదలిపెట్టడం న్యాయం కాదు. సమస్య యొక్క పరిష్కారం ఒక భాగం మాత్రమే. కానీ దాడులు చేసిన వాళ్ల మీద, సోషల్ బాయ్‌కాట్ చేసిన వాళ్ల మీద, హత్యలు చేసిన వాళ్ల మీద కఠినమైన చ ర్యలు తీసుకోకుండా కాంప్రమైజ్ మెథడ్‌లో ఆలోచిస్తున్నారు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, మా పరిధిలో ఉన్న పెనుబాక గ్రామంలో ఎటువంటి గొడవలు, బహిష్కరణలు జరగలేదని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Item No.II - All the Papers are deemed to have been laid on the Table:

## PAPERS LAID ON THE TABLE

1. A copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 2010-2011, as required under Section 619(2) of the Companies Act, 1956.

2. A copy in each of the Annual Report of the Hyderabad Metro Rail Limited for the year 2009-2010 as required under Section 619-A of the Companies Act, 1956.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల : అధ్యక్షా, శాసన సభ్యులకు, శాసన మండలి సభ్యులకు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నారనే విషయం చెప్పారు. శాసన మండలి సభ్యులకు సమావేశాలు లేని సందర్భంలో మరియు శాసన మండలి సభ్యులు నగరంలో లేని సందర్భంలో క్రీడలను ఆర్గనైజ్ చేయడం ఎంతవరకు సమంజసం? అంటే శాసన మండలి సభ్యులు ఆ క్రీడాపోటీలలో పాల్గొనకూడదనుకునే ఆలోచన ఏమైనా ఉందా? లేకపోతే శాసనసభ్యులకు శాసనమండలి సభ్యులతో కలసి క్రీడలలో పాల్గొనే ఉత్సాహం లేకపోతే శాసన మండలి సభ్యులకు సెపరేట్‌గా క్రీడా పోటీలను నిర్వహించండి. ఇది చాలా అన్యాయం.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, సభ్యులు శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్‌గారు చెప్పినట్లు, శాసనమండలి సభ్యులు పెద్ద వారు, వారు శాసనసభ్యులతో క్రీడాపోటీలలో పాల్గొనలేరని శాసనసభ్యులు అనుకుంటే, వాళ్లతో మాకు పోటీ పెట్టండి సర్. మీరు రెఫరీగా ఉండండి. ఎవరు గెలుస్తారో కూడా చూద్దాము.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, ఈ క్రీడా పోటీల విషయంలో దురదృష్టవశాత్తూ గౌరవ సభ్యులు ఎందుకు అపార్థం చేసుకున్నారోగానీ, మొన్న జరిగిన ఆ క్రీడా కార్యక్రమంలో కొంతమంది గౌరవ శాసనమండలి సభ్యులు కూడా పార్టిసిపేట్ చేశారు. సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు కూడా పాల్గొన్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మమ్మల్ని ఎవరూ ఇన్‌వైట్ చేయలేదు.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, స్పోర్ట్స్ యాక్టివిటీ చేద్దామని సడెన్‌గా అసెంబ్లీ స్పీకర్‌గారు నిర్ణయం తీసుకున్నారు. మొన్న సాయంత్రం గౌరవ ముఖ్యమంత్రిగారు, స్పీకర్‌గారు వచ్చి క్రీడా పోటీలను నిర్వహించడానికి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రస్తుతం క్రీడా పోటీలు జరుగుతూనే ఉన్నాయి. క్రీడాపోటీలేమీ అయిపోలేదు. చాలా మంది గౌరవ శాసనమండలి సభ్యులు నగరంలో లేకపోవడంవల్ల వారికి ముందుగా ఈ క్రీడాపోటీల గురించి తెలియపరచడంలో కొంత ఇబ్బందికి గురవడం వాస్తవం. మొదటి రోజున సభ్యులు క్రికెట్‌ను ఆడడం జరిగింది. నిన్ననే ఇండోర్ స్టేడియంలో షటిల్ బాడ్మింటన్ పోటీలు జరిగాయి. మిగిలిన క్రీడా పోటీలన్నీ కూడా జరుగుతాయి. దయచేసి గౌరవ శాసన మండలి సభ్యులంతా ఆ క్రీడలలో పాల్గొని, వారిలో ఉన్న క్రీడా ప్రతిభా పాటవాలను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN : Two days back, I was invited to that. I said I am not going to attend since the Members are not in Session. I thought that if I go, I will become a party to it and I said, I must carry the entire House with me. There is a lapse on your part in not obtaining the convenient date from the Hon'ble Chief Minister during Session days. When the House is in recess and when the Members are far away in their Districts, it is not proper to inform them in the morning asking them to come in the evening to participate in the Legislators Sports Meet. There is no coordination. They are unnecessarily bringing my name and the name of the Hon'ble Speaker and name of the Hon'ble Chief Minister. There is no coordination in fixing the convenient date. సభ మధ్యలో గాప్ వచ్చే చివరి రోజు నాడు ముఖ్యమంత్రిగారితో క్రీడా పోటీలు ప్రారంభోత్సవం చేసి ఉంటే బాగుండేది. That they did not do it. Try to understand. It is not belittling anybody. నేను అర్థం చేసుకున్న ప్రకారం వాస్తవానికి జరిగిందేమిటంటే, ఈ క్రీడాపోటీల తేదీని నిర్ధారించడంలో సంబంధిత శాఖ వారికి, సభ్యులకు మధ్య కమ్యూనికేషన్ గాప్ వల్ల ఇలా జరిగింది.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, వాస్తవం సర్. కమ్యూనికేషన్ గాప్ ఉంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, పేపర్‌లో శాసన సభ్యులకు, శాసన మండలి సభ్యులకు క్రీడాపోటీలు ఈ రోజు నుంచే ప్రారంభమని నోటీసు వచ్చింది. దానిని చూసి నేను మొన్న ఆ కార్యక్రమానికి వెళ్లాను. నేను తప్ప వేరొక శాసన మండలి సభ్యులెవరూ ఆ కార్యక్రమానికి రాలేదు. ఆరోజు శాసన మండలి సభ్యులెవరూ రాలేదని నేను అడిగితే, సభ మధ్యలో గాప్ వచ్చింది కాబట్టి కమ్యూనికేషన్ గాప్ వల్ల సభ్యులెవరూ రాలేదని చెప్పారు. మరో విషయమేమిటంటే, శాసనసభ్యులు

మరియు శాసన మండలి సభ్యులకు వ్యవసాయంపై అవగాహన కలిగించాలనే ప్రయత్నంలో భాగంగా, చైనా వంటి ఇతర దేశాలు సభ్యులు సందర్శించనున్నారనే విషయం అంతకు ముందు వార్తా పత్రికలలో కూడా ప్రచురించడం జరిగింది. నిన్ననే స్పీకర్‌గారి ఛాంబర్స్‌లో శాసనసభ్యులు మరియు శాసన మండలి సభ్యుల ఫారిన్ టూర్ గురించి కొంతమంది శాసనసభ్యులతో ఒక సమావేశం జరిగింది. నేను నిన్న ఫారిన్ టూర్‌కు వెళ్లే వారి లిస్టును చూస్తే, విదేశాలు సందర్శించే లిస్టులో శాసన సభ్యుల పేర్లు మాత్రమే ఉన్నాయి. మన శాసనమండలి సభ్యుల పేర్ల లిస్టు లేదు. వారిని మన శాసన మండలి సభ్యుల లిస్టును గురించి నేను అడిగితే, మీరు లిస్టు యివ్వాలి, ఈ విషయంలో మీ ఛైర్మన్ గారితో మాట్లాడాలని అన్నారు. ఈ క్రీడా పోటీల విషయంలో ఏ విధంగా అయితే జరిగిందో ఈ విదేశీ పర్యటన కూడా అలాగే జరుగుతుంది. శాసనమండలి సభ్యులను చిన్న చూపు చూస్తున్నారా ? శాసనసభకు, శాసనమండలికి మధ్య అవగాహన ఉండాలా, అక్కర్లేదా ? ఈ విషయంలో వారు ముందుగానే శాసన మండలి ఛైర్మన్‌గారితో సంప్రదించాలి కదా. శాసన మండలి సభ్యులు కూడా విదేశాలు వెళ్లాలి కదా. శాసనసభ్యులు మాత్రమే విదేశాలకు వెళ్లాలా?లేకపోతే వారిది వారే చూసుకుంటున్నారా ? పెద్దల సభ కాబట్టి సభ్యులందరూ ముసలివాళ్లు అయిపోయారని అనుకుంటున్నారా ? ఇది మంచి పద్ధతి కాదు. ఇది నిజంగా మన సభను కించపరచడమే. విదేశాలు సందర్శించడానికి ముందుగా శాసనసభ్యుల పేర్లున్న లిస్టును వారు సిద్ధం చేసుకుంటున్నారు. శాసనమండలి సభ్యుల పేర్లున్న లిస్టును తీసుకోలేదెందుకు? మంత్రులుగా ఉన్న వారు శాసనసభలోని మంత్రులే, శాసనమండలిలో కూడా మంత్రులే. మీరు కుర్రాళ్లని వారిని సమర్థించకండి. ఈ రెండు సభలూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లాలి. మా లీడర్ గారితోగానీ, ఫ్లోర్ లీడర్స్‌తో గానీ ఈ విషయంలో సంప్రదించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : ఈ విషయంలో విచక్షణ ఏమీ లేదు. Due to pressure of work, there was some communication gap between us and the Departmental officers. There is nothing more than that. I am very sure on that. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు, స్పీకర్‌గారు, నేను అన్ని విషయాలు మాట్లాడుకుంటాము. మీరు ఏ తేదీ నిర్ణయిస్తే ఆ తేదికి వస్తామని వారు అంటారు. ముఖ్యమంత్రిగారు, స్పీకర్‌గారు, మా మధ్య మంచి సమన్వయం ఉంది. That is why, on the issue of fixing of date, the Department should have come up with prior preparation. That is not happening. We can sort it out.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, నేను మొత్తం సభలోని మొత్తం సభ్యులందరి దృష్టికి తీసుకువచ్చేదేమంటే, శాసనసభలో సరిగా చర్చ జరిగినా, జరుగకపోయినా, శాసనమండలిలో ఛైర్మన్ గారి నాయకత్వంలో ప్రజా సమస్యలపై ప్రశ్నలు, సమాధానాలు మరియు ఇతర చర్చలు ప్రతిరోజూ తప్పకుండా అద్భుతంగా జరుగుతాయనే విషయం అందరికీ తెలుసు. ఈ సమయంలో మీరు చాలా డెమొక్రటిక్‌గా, లిబరల్‌గా ఉన్నటువంటి విషయం వాస్తవం. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా తెలుసు. కానీ

నేను ఏమి కోరుతున్నానంటే, కొన్ని సార్లు మీరు నియంతగా కూడా ఉండాలి. సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు చెప్పినట్లు, ప్రభుత్వ ధనంతో శాసనసభ్యులంతా విదేశాలకు వెళుతున్నారు. వారేమీ వాళ్ల స్వంత డబ్బుతో వెళ్లడంలేదు. When we are spending people's money do you think that this House not belongs to the people? Why you are unable to coordinate? Why this partiality? If such is the case, if they go to China, I request you to decide to go either to Russia, Japan or Korea, we will visit and put forward a wonderful report before the Government.

మ 12.10

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, శాసనసభ, శాసనమండలి రెండింటినీ ప్రభుత్వం సమానంగా చూడడంలేదు. శాసనసభ, సభ్యులకు మాత్రం చాలా ప్రాధాన్యతనిస్తారు కానీ శాసనమండలికి ఇవ్వడం లేదు. వివిధ రంగాలలో నిష్ణాతులైన వారు ఈ సభకి ఎన్నుకోబడతారు. మరి వీళ్ళకు ఆటలపోటీలు అక్కర లేదా? శెలవులో ఉన్నపుడు ఆటలపోటీలు నిర్వహిస్తే ఎవరు ఆడతారు? మంత్రిగారు ఇంకా ఏమీ కాలేదని చెప్తున్నారు. కానీ ఏరాసు ప్రతాప్‌రెడ్డి బాడ్మింటన్ ఛాంపియన్ అయినట్లు ఈ రోజు దినపత్రికలో వచ్చింది. ఇక్కడ కూడా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఛాంపియన్ అయినవాళ్ళకి అభినందనలు తెలియచేద్దాం. This House will congratulate him.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు ( రంగారెడ్డి, హైదరాడాద్ ) : సార్, ఒక్క ఆటలలోనే కాదు. ఇతర విషయాలలో కూడా ఎం.ఎల్.సిలను చాలా చిన్న చూపు చూస్తున్నారు. పురపాలక సంస్థకు సంబంధించిన మంత్రిగారు నిన్న గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ఎం.ఎల్.ఏలను ఆహ్వానించి నీటి కొరత గురించి మాట్లాడడం జరిగింది. కానీ ఎం.ఎల్.సిలను పిలవలేదు.

మిస్టర్ ఛైర్మన్ : అది అధికారులు చేస్తారండీ.

SRI M.S.PRABHAKAR RAO: This is too much Sir. How can we leave these Officers. Some action has to be initiated against the Officers. This is not related to an individual. It involves the respect of the whole House and we have to view it very seriously.

MR CHAIRMAN: I will convene a meeting with the Chief Secretary and other officers.

SRI M.S.PRABHAKAR RAO: Thank you sir.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః సార్, ఎం.ఎల్.ఏల, ఎం.ఎల్.సిల ఫండ్‌కు కోటి రూపాయలు కేటాయిస్తారు. రు.50 లక్షలు మాత్రం ఎక్కడైనా ఖర్చు చేయమని మా ఎం.ఎల్.సిలకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన రు.50 లక్షలు ఇన్‌ఛార్జ్ మంత్రి అనుమతితోనే ఖర్చు చేయాలంటారు. కానీ ఎం.ఎల్.ఏలకు వారి కోటి రూపాయలతోబాటు, మా ఎం.ఎల్.సిల ఫండ్ నుండి కూడా రు.50 లక్షలు ఇస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం సార్.

(అంతరాయం)

శ్రీ కె.పార్థసారధి ః శాసనసభ్యుల ఫండ్స్ కూడా రు.50 లక్షల వరకు మాత్రమే ఖర్చు పెడుతున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, శాసనమండలి సభ్యుల విషయాలలో మాత్రం అధికారులు వివక్షతగా చూస్తున్నారు. మా ఎం.ఎల్.ఎ రంగారెడ్డిగారు నిన్న ఆటల పోటీలకు వెళ్తుంటే నేను కూడా వారి వెంట వెళ్ళాను. అక్కడ ఎం.ఎల్.సిలను రిసీవ్ చేసుకునేవాళ్ళు గానీ, ఆటలలో పాల్గొనమని అడిగేవాళ్ళు గానీ లేరు. మనకు మనమే జోక్యం చేసుకుని వెళ్ళే పరిస్థితి ఉంది.

నల్గొండ జిల్లాలో శ్రీ బాబూ జగజ్జీవన్ రాం, శ్రీ అంబేద్కర్‌గార్ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్‌గారు కూడా వచ్చారు. నా అధికార నియోజకవర్గం అది. శిలా ఫలకం మీద గానీ, ఆహ్వానపత్రికలో గానీ నా పేరు లేదు. ప్రొటోకాల్ ప్రకారంగా శాసనసభ్యునిపేరు కన్నా పైన శాసనమండలి సభ్యుని పేరు ఉండాలనే నిబంధన ఉంది. కానీ ప్రొటోకాల్ పాటించాల్సిన సందర్భం వచ్చినపుడు మాత్రం పాటించడంలేదు. లోక్‌సభ సభాపతిగారు వచ్చినపుడు తమరి సమక్షంలోనే నాకు అన్యాయం జరిగింది. ఇలాంటివి జరుగుతున్నపుడు చర్యలు తీసుకోకపోతే శాసనమండలి పట్ల ప్రజలకు ఏమి గౌరవం ఉంటుంది? సొంత నియోజకవర్గంలో ప్రొటోకాల్ అమలు చేయాల్సిన అధికారులు అమలు చేయడం లేదు. ఈ విషయాన్ని నేను ప్రివిలేజస్ కమిటీలో పెడ్తాను.

SRI KANNA LAKSHMINARAYANA ( ఉంగుటూరు వెస్ట్ ) : It is not a Government function. ప్రభుత్వేతర కార్యక్రమాలలో కూడా ప్రొటోకాల్ అమలుచేయమని చెబితే ఎలా? ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాలు అయితేనే ప్రొటోకాల్ అమలు చేయడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః శిలా ఫలకం ఏర్పాటు చేసింది స్థానికంగా ఉన్న దళిత సంస్థ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః దానికి కూడా ప్రొటోకాల్ అంటే ఎలా? ప్రభుత్వ ఫండ్స్ ఇన్‌వాల్వ్ అయిన కార్యక్రమంగానీ, ప్రభుత్వం నిర్వహించే ఫంక్షన్ అయితేనే ప్రొటోకాల్ వర్తిస్తుంది. ప్రతిదానికీ ప్రొటోకాల్ అంటే ఎలా? ప్రొటోకాల్‌ను కలెక్టర్‌గారు పర్యవేక్షిస్తారు. అందులో మంత్రిగారి బాధ్యత ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ ః నల్గొండలో దళిత సంస్థ నిర్వహించిన సమావేశం అయ్యాక అందరూ కలిసి భోజనం చేస్తున్నపుడు చేరుపల్లి సీతారాములు గారు కూడా ఉన్నారు. అక్కడ ప్రొటోకాల్ పాటించాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, భోజనానికి తమరు ఆహ్వానించారు. అందుకు ధన్యవాదాలు. అది ప్రభుత్వేతర కార్యక్రమం అంటున్నారు. అయితే అధికారిక కార్యక్రమాలలో కూడా ఎన్నోసార్లు అన్యాయం జరిగింది. నల్గొండ జిల్లాలోని నల్గొండ నియోజకవర్గంలో ఎన్నోసార్లు ప్రొటోకాల్ అతిక్రమించడం జరిగింది. నేను ప్రివిలేజస్ కమిటీకి లేఖ కూడా పంపించాను. కానీ ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. వాటిమీద చర్యలు తీసుకుని న్యాయం చేయండి.

శ్రీ ఎం.సుధాకర్ బాబు ః శాసనమండలి సభ్యుల గురించి అందరూ మాట్లాడుతున్నారు. కానీ జరిగే అన్యాయం జరుగుతూనే ఉంది. ఇప్పుడు మాత్రం క్రీడలలో నూటికి నూరుపాళ్ళు మాకు అన్యాయం జరిగింది. ఇప్పటివరకు ఒక్క సభ్యునికి కూడా సమాచారం లేదు. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుంది, ఎప్పుడు పూర్తవుతుందనే వివరాలు, ప్రతిరోజూ జరుగుతున్న కార్యక్రమాల వివరాలుగానీ తెలియపరచకపోవడం మాత్రం మొత్తం శాసనమండలిని అవమానపరిచినట్లే. ఇకపై ఈ వ్యత్యాసాలు లేకుండా చూడాల్సిన బాధ్యత తమరిపై ఉంది. ఎందుకంటే ఒక్కసారి, రెండుసార్లు కాదు ప్రతీసారీ పెద్దల సభ అయిన శాసనమండలిని అవమానపరుస్తూ పోతే ఎక్కడ భరిస్తాము? దయచేసి దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాలి.

శ్రీ వట్టి వసంత కుమార్ ః అందరు గౌరవసభ్యులకు సమాచారాన్ని పంపించడం జరిగింది. కాకపోతే శాసనమండలి సమావేశాలు జరగనపుడు ఆటలపోటీలు నిర్వహించడమనేది సమాచార లోపమే. Sincerely sorry for this.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః పెద్దలను అగౌరపరుస్తున్నారు కదా! మమ్మల్ని గౌరవించండి అని బ్రతిమలాడాల్సి వస్తోంది.

(అంతరాయం)

శ్రీ వట్టి వసంత కుమార్ ః నన్ను మాట్లాడడం పూర్తిచెయ్యనివ్వండి. ఇది పెద్దల సభ. దయచేసి వినండి. ప్రొటోకాల్‌కు సంబంధించిన విషయాన్ని తమరు సభ దృష్టికి తెచ్చారు. ఆ విషయాన్ని గౌరవ ఛైర్మన్‌గారు చూస్తారు.

(అంతరాయం)

శాసనసభ్యులు చైనా వెళ్తున్నారా? అని కొందరు సభ్యులు అడుగుతున్నారు. ఇప్పటివరకూ ఈ విషయం మా నాలెడ్జ్‌లోనూ, ఇక్కడున్న మంత్రుల నాలెడ్జ్‌లోనూ లేదు. కొంతమంది శాసనసభ్యులు విదేశాలకు టూర్‌కు తీసుకెళ్ళాలని అడుగుతున్నారని చూచాయిగా మాకు తెలుసు. కానీ దానిమీద ఒక నిర్ణయం అంటూ తీసుకున్నారని అనుకోవడంలేదు. నిర్ణయం తీసుకుంటే మాత్రం తప్పకుండా శాసనమండలి సభ్యులను కూడా పరిగణనలోకి తీసుకుని చేయడం జరుగుతుంది. శాసనసభ వ్యవహారాల మంత్రిగారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్తాను.

మ. 12.20

కానీ దాని మీద ఒక నిర్ణయం అంటూ తీసుకున్నారని నేను అనుకోవడం లేదు. ఆ నిర్ణయం కనుక తీసుకుంటే, తప్పకుండా శాసన మండలి సభ్యులను కూడా పరిగణనలోనికి తీసుకునే చేస్తారు గానీ, మరేరకంగానూ ఉండదు. అధ్యక్షా, తప్పకుండా నేను ఈ అంశాన్ని లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ దగ్గరకి కూడా తీసుకువెడతాను. తమరు, స్పీకర్ గారు కలిసి మాట్లాడుకుంటారు. We will ensure that it will not recur.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, విదేశీ పర్యటనకు వెళ్ళాలనే ఉత్సాహం, కుతూహలం మాకు లేదు. ఒక ఇష్యూ మీద అది మన దేశానికి ఉపయోగకరం అంటేనే మేము వెడతాము కానీ, విదేశాలను పర్యటించాలనే ఉబలాటం మాత్రం మాకు లేదని చెప్పదలచుకున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః శాసనసభ సభ్యులు స్పీకర్‌గారికి చెప్పి వాళ్ళు పనులు చేయించుకుని, హ్యాపీగా ఉంటున్నారు. శాసన మండలిలోనేమో ఛైర్మన్ గారు టైం ఇచ్చి, విన్నందుకే మేము హ్యాపీ అవుతున్నాము. పని అడిగేది లేదు, చేసేది లేదు.

(సభ్యుల నవ్వులు)

శాసనసభకు, శాసనమండలికి తేడా ఇదే. అధ్యక్షా, కనీసం మీరు మాకు మాట్లాడడానికి అనుమతిస్తున్నారు కాబట్టి, మా కష్టసుఖాలను మీ ముందు చెప్పుకుంటున్నాము. మీరు హౌజ్‌లో మాకు టైం ఇచ్చినందుకు మీకు హ్యాపీ, మాట్లాడినందుకు మాకు హ్యాపీనే. అంతకు మించి ఇక్కడ ఏమీ ఉండడం లేదు.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : వాస్తవాన్ని గ్రహించినందుకు ధన్యవాదాలు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ధన్యవాదములు.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, తమరు రియాక్ట్ అయిన తరువాత దాని గురించి మేము ఇంకా కామెంట్ చేయడమనేది అంత అప్రాప్రియేట్ అనుకోవడం లేదు. కానీ, మినిస్టర్ వట్టి వసంతకుమార్ గారు వట్టి మాటలు చెప్పడం వేరు. నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. The first priority is the Chairman, next the Speaker. ఏ విషయమైనా మీతో మాట్లాడి స్పీకర్ నిర్ణయం తీసుకోవడమనేది he has every right. కానీ అలా జరగడం లేదు. ఇటువంటివి చాలా సందర్భాలు ఉన్నాయి, కానీ, నేను వాటిని ఇప్పుడు ప్రస్తావించదలచుకోలేదు. You are not giving due respect to the Chair, particularly the Chairman of A.P. Legislative Council.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, చైర్ అన్నా, చైర్మన్ అన్నా నాకు చాలా గౌరవం. ఏ విధమైన తృణీకార భావం గానీ, మరేది లేదు. తమరంటే మొత్తం క్యాబినెట్‌కు కానీ, అందరికీ కూడా అత్యంత గౌరవం.

మిస్టర్ ఛైర్మన్ : ముఖ్యమంత్రిగారు కూడా నన్ను అన్నా అని పిలుస్తారు. స్పీకర్ గారు కూడా నన్ను అంకుల్ అని పలకరిస్తారు... ఎటువంటి భేదభావం మాకు లేదు. నేను చెప్పేదేమంటే మాకు ఏమన్నా కాగితాలు వస్తే కొంచెం ముందు, వెనక ఆలశ్యం అవడంతో అవన్నీ ఇంతలోనే పేపర్లలోకి వెడతాయి. ఇగ్నోర్ చేశారు అని మీడియా వారు అనుకుంటారు. There is perfect coordination among the three viz. Leader of the Congress Legislative Party, myself and the Hon'ble Speaker. మేమంతా డ్యూటీ మైండ్. More than that, we want to raise the image of the Institution held by the Hon'ble Chief Minister. ఇందులో మాకు ఎవరికీ తేడా లేదు, ఇది వాస్తవం. అసలు ఒక కాగితం వస్తే, దానిని టేబుల్ మీద పెట్టేస్తే సరిపోతుంది. ఆ కాగితం రాకుండా, స్పీకర్‌కు వెళ్ళి నాకు రావాలి, లేకపోతే నాకు వచ్చిన తరువాత స్పీకర్‌కు వెళ్ళాలి, ఈ లోపునే అన్ని ఛానళ్ళలోనూ వచ్చేస్తుంది. గతంలో అరకు వెళ్ళినప్పుడు అందరినీ తీసుకువెళ్ళాము కదా. అప్పుడు నేను కూడా

మీతోపాటు వచ్చాను కదా. మొన్న హర్యానా స్పీకర్ గారు కూడా 17, 18 వ తారీఖులలో యూత్ పార్లమెంట్ అసోసియేషన్‌కు రమ్మనమని ముందు నాకు లెటర్ వ్రాశారు. తరువాత స్పీకర్‌గారికి కూడా వచ్చింది. నాకు ఇన్ఫర్మేషన్ వచ్చినవెంటనే నేను స్పీకర్‌గారికి పాస్‌ఆన్ చేశాను. The message gone today morning to the Hon'ble Speaker, Manohar garu... చండీఘర్‌లో యూత్ పార్లమెంట్ మీటింగ్స్ జరుగుతున్నాయి, రమ్మనమని వ్రాశారు. మేము తరచుగా మాట్లాడుకుంటూనే ఉంటాము.

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా , నేను ఒక్క విషయం క్లారిఫై చేయాలి...

మిస్టర్ ఛైర్మన్ ః నేను ఒకటి చేబుతాను. ఇటువంటి డేట్స్ ఏమైనా ఉంటే, కనీసం ఫ్లోర్ లీడర్స్‌తో అన్నా మాట్లాడితే సరిపోతుంది. డేట్స్ ఫిక్స్ చేయడం విషయమ్మై లా మినిష్టర్ గారు నాతో మాట్లాడారు. ఏరాసు ప్రతాప్ రెడ్డికి కూడా కల్చరల్ విషయమ్మై మరియు క్రీడలకు సంబంధించి కూడా ఆయనకు ఇంట్రెస్ట్ ఎక్కువ. ఆ తేదీలు ఫిక్స్ చేయడం గురించి ముందుగా ఎవరికీ తెలియదు. ముఖ్యమంత్రిగారికి కూడా తరువాత తెలిసింది. లాస్ట్ మినిట్‌లో నాకు చెప్పారు. రేపు సి.ఎం. గారు మహబూబ్‌నగర్ వెడుతున్నారు కావున, ఈ రోజు పెట్టుకుంటామని అన్నారు. ఏం చేస్తాం మరి, శుభస్య శీఘ్రం అన్నాము. అందువల్ల నేను ఏం చెప్పానంటే, హౌజ్ అడ్జర్న్ అయ్యే ముందరే ఈ డేట్స్ పెట్టుకుని ఉంటే, వాటికనుగుణంగా సభ్యులు అడ్జస్ట్ చేసుకుని, వచ్చేవారు. మరొకటి హౌసింగ్ సొసైటీకి సంబంధించి....

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి ః సార్, ప్రైజులు అన్నీ మంత్రులే తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి...

మిస్టర్ ఛైర్మన్ః మంత్రులందరూ ఎనర్జీగా డైనమిక్‌గా ఉన్నారు.

(ట్రెజరీ బెంచెస్ వైపునుండి నవ్వులు)

శ్రీ వట్టి వసంతకుమార్ ః ఒక్క విషయం క్లారిఫై చేయదల్చుకున్నాను. సభ్యులు ముసలివాళ్లు అయిపోయారని, నన్నపనేని రాజకుమారిగారు ముసలి వాళ్లు అయిపోయారనే భావన మాకు లేదు. ఆవిడ ఎప్పుడూ ever young. ఎప్పుడూ అలాగే ఉండాలని భగవంతుని నిండు మనసుతో కోరుకుంటున్నాము. ఆవిడ అరవైలో ఇరవైలాగా ఉంటారు. రాజకుమారిగారు దయచేసి అపార్థం చేసుకోకండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సార్, వట్టి వసంతకుమార్ ఎప్పుడూ గట్టి మాటలు చెబుతూనే ఉంటాడు. పెద్దల సభ అయినంత మాత్రాన మనమందరం ముసలివాళ్లము అయ్యామా, మాకు రెస్పెక్ట్ ఇవ్వండి అని అడిగాము అంతే.

శ్రీ వట్టి వసంతకుమార్ ః వయసు ఎంతైనా మీ మనసు మాత్రం ఎప్పుడూ యంగ్‌గానే ఉంటుంది. ఆ విషయం మాకు తెలుసు. కాబట్టి, మేమెప్పుడూ మీరు ముసలి వాళ్లయ్యారని మేమెప్పుడూ భావించడం లేదు. మీరెప్పుడూ ఇదేవిధంగా ఆనందంగా, యంగ్‌గా ఉండాలనే భగవంతుని కోరుకుంటున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, మంత్రిగారు కాస్త ముందుకు వచ్చి, ఈ 26 జీవోలకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను ఛైర్మన్‌గారి ముందు ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. వాటిని చూసే అదృష్టం మాకు కలిగించండి. అసలు ఏం జరుగుతోందనే విషయాలు మాకు తెలుస్తాయి. సబ్‌జుడీస్ అయినంతమాత్రాన మాకు ఫైల్సు చూపించకూడదనే నిబంధనలు ఏమీ లేవు. కాబట్టి ఫైల్సును ఛైర్మన్ గారి ముందు పెట్టమనండి. ఎవరికి ఇంట్రస్ట్ ఉంటే వారు వచ్చి చూస్తారు. సుప్రీం కోర్టు మంత్రులకు నోటీసులు ఇచ్చింది. మరి ఆ విషయం మాకు తెలియచెప్పడంలో తప్పేమి ఉంది? లేదా విచారణ పూర్తయ్యేవరకూ స్వచ్ఛందంగా ఆరుగురు మంత్రులు రాజీనామా ఇవ్వమనండి.

MR. CHAIRMAN: Now, item III of the Agenda...

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా, ఎక్సైజ్ మినిష్టర్ గారు అవుట్ ఆఫ్ స్టేషన్ సార్... ఆయన లేరు.

మిస్టర్ ఛైర్మన్ ః నాకు ఆయన రాత్రి ఫోన్ చేశారు..

శ్రీ వట్టి వసంతకుమార్ ః ఆయన ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారు...

MR. CHAIRMAN: Somebody wants to talk, you can note the same and pass it on to the Hon'ble Minister...

శ్రీ దాడి వీరభద్రరావు ః నోట్ ఫైల్ పెట్టమనండి సార్.

శ్రీ వట్టి వసంత కుమార్ ః రెడ్డి వచ్చె మొదలాడె అన్నట్లు మళ్లా మంత్రులు నోటీసులు ఇచ్చారు, మంత్రులు రాజీనామా చేయాలి అని పదే పదే ఈ విధంగా అంటున్నారు. మీకు మీ పార్టీ నాయకుడి మీద కోపం ఉంటే ఉండవచ్చు. కానీ, ఏదో రకంగా మీ నాయకుడిని తిట్టించాలి, ఆయన చేసిన గత చరిత్రలన్నీ కూడా సభముందు చెప్పాలి అనే భావన ఉంటే మాట్లాడమనండి సార్. అంతే గానీ, కోర్టులను తప్పు పట్టి

ప్రైమాఫెసీ ఉందని అన్నా రాజీనామా చేయని నాయకుడిని ముందు పెట్టుకుని ఈనాడు మంత్రులను రాజీనామా చేయమని అడుగుతున్నారు. ఇలా అడగడానికి మీకు ఏ రకమైన హక్కు ఉంది?

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : ప్రజాధనం దుర్వినియోగం జరిగినప్పుడు ...

శ్రీ వట్టి వసంతకుమార్ : ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్న సందర్భంలోనే జస్టిస్ సోమశేఖర్ కమీషన్ తప్పు పట్టింది. లిక్కర్ స్కాములో ఏసిబి కోర్టు తప్పు పట్టింది. దానిమీద పైకెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఏ రోజు కూడా రాజీనామా చేస్తామన్న ప్రస్తావన తీసుకురాకుండా ఈ రకంగా వ్యవహరించిన మీరు ఈ రకంగా అనడం భావ్యం కాదు. ఇంతకుముందు నేను చాలా క్లారిటీతో చెప్పాను. Issue notice before admission. అంటే కౌంటర్ పడిన తరువాత మెరిట్స్ ఆఫ్ ది కేస్ చూసిన తరువాత whether to admit the case or not is the crux of the point.

*మ.12.30*

ఈ నోటీసులో, issued the Notices , but to whom? The other party is the Central Bureau of Investigation. The question before the Hon'ble Supreme Court is…… (addressing the Members of Telugu Desam Party), please, let me complete and afterwards you can speak. ............ ఈ 26 జి.ఓల విషయంలో సి.బి.ఐ ఇన్వెస్టిగేషన్ నడుస్తుంది. Some of the people were questioned. Everything is transparent… Let's await the findings of the investigation by the C.B.I and the decision of the Hon'ble Supreme Court.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా! ఇది ప్రజలకు, ప్రజాధనానికి సంబంధించిన విషయం. నోట్ ఫైళ్ళు సభలో పెడతారా, పెట్టరా. మీరేదో ఉపన్యాసాల్లు వల్లిస్తే, ఇక్కడ వినడానికి లేము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! దేశం, రాష్ట్రం అంతా ఎదురు చూస్తున్న విషయం. మంత్రుల మీద ఇన్ని ఆరోపణలు వస్తున్నపుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఏమీ జరిగిందో తెలుసుకునే హక్కు మాకు ఉంది. సి.బి.ఐ వారు విచారిస్తున్నారు, పేపర్లో చూస్తున్నాము, టి.విలలో చూస్తున్నాము అనేది కాకుండా, వాస్తవంగా ఏమి జరిగిందో సభ్యులుగా మాకు తెలుసుకునే హక్కు ఉంది. మా హక్కులు హరించేటువంటి పరిస్థితులు రావడానికి వీలులేదు. మంత్రిగారిని నోట్ ఫైల్స్ అన్నీ సభముందు, లేదా ఛైర్మన్‌గారి ముందు పెట్టమనండి. ఇవి ఏమీ లేకుండా రాష్ట్రాన్ని చీకటిలో ముంచేసి, మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను, ఇతర అధికారులను జైలుకు వెళ్ళమనండి, మంత్రులు మాత్రం

హాపీగా ఉంటాము, మేము సంతకాలు పెట్టినా కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు అనేది సరైన పద్ధతి కాదు. You are also equally responsible. మంత్రులు వారి బాధ్యతలను ఖచ్చితంగా నెరవేర్చారా, లేదా? అలాగే ఇందులో ఉన్న జి.ఓలకు సంబంధించిన బాధ్యత పూర్తిగా మంత్రులదే. కాబట్టి మంత్రులు తప్పకుండా సంజాయిషీ ఇవ్వాలి. వారిని ఇంటరాగేట్ చేయాలి. విచారణ పూర్తయ్యే వరకూ మంత్రులు రాజీనామా చేయాల్సిన అవసరం ఉందని మేము డిమాండు చేస్తున్నాము.

SRI VATTI VASANT KUMAR: Our procedure is, as per the practice. ఈ సభలో, సభ్యులు కోరినవి చర్చించే అవకాశాలు ఉన్నా కూడా, నాయకులు కావాలని హైకోర్టుకు వెళ్ళి, ఈ 26 జి.ఓలనూ క్వశ్చన్ చేసి, .... వినండి . . . దయచేసి వినండి... గతంలో అనేక ఇష్యూలు ఉన్నాయి. ఇవాళ కొత్తగా వచ్చినవి కాదు. Whom the matter is subjudiced is should not be discussed in the House. కాబట్టి దానిని మీరు పరిగణలోనికి తీసుకొని, అవుట్ కం ఆఫ్ ద ఇన్వెస్టిగేషన్ కోసం ఎదురు చూడాలి తప్ప ఈ రకమైన గలాభాలు చేయడం వల్ల ఎటువంటి అర్థం ఉండదు.

(సభ్యులు సర్వశ్రీ పొగాకు యాదగిరి, అంగర రామ మోహన్, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి శ్రీమతి నన్నపనేని రాజకుమారి, తదితరులు "ఆరుగురు మంత్రులు రాజీనామా చేయాలి", "26 జి.ఓల నోట్ ఫైళ్ళను వెంటనే సభలో పెట్టాలి" అంటూ వెల్ దగ్గరకు వచ్చారు)

(26 జి.ఓలు సభలో పెట్టాలనే విషయమై తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet at 10.00 a.m. tomorrow the 15th day of March, 2012.

(Then the House adjourned at 12.35 p.m., to meet again on 15.03.2012 at 10.00 a.m.)